వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 82 విశాఖపట్నం, 04 జనవరి 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

కెసిఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి : జివిఎల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈరోజు లాసన్స్ బే కాలనీ లో గల బిజెపి కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో రాజ్య సభ సభ్యులు జి వి ఎల్ నరసింహా రావు మాట్లాడుతూ. బీ ఆర్ ఎస్ లో పలువురు చేరారని అంటున్నారు . మా ప్రశ్నలు సమాధానం చెప్పకనే ఆంధ్రాలో అడుగు పెట్టాలి. ఆంధ్రా వాళ్ళు కుక్కలు తరిమి తరిమి కొట్టండి అన్నావు. ఆంధ్రా పాలకులు, పార్టీలు అవసరమా అన్నావు. ఆంధ్రకు నీరు ఆపవు. కృష్ణ ట్రిబ్యునల్ అడ్డుకున్నావు. ఏమి ముఖం పెట్టుకుని ఇక్కడకు వస్తావు. తెలంగాణ లో దుర్మార్గపు పాలన చేస్తున్నారు. విభజన బిల్లు సమస్యలు పరిష్కారం కాలేదు. ఆంధ్రకు రాజధాని లేకుండా చేశారు. కోవిడ్ సమయంలో ఆంధ్రా వాళ్ళను అడ్డుకున్నారు అని గుర్తు చేశారు. ఆంధ్ర పాలకులు చంద్ర బాబు ఆస్తులు హైదరాబాద్ లో ఉన్నందునే వాళ్ళను బ్లాక్ మెయిల్ చేసి రాజకీయాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మీకు ఓట్లు పడవు. అక్కడ బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు కెసిఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన కెసిఆర్ వీడియోలు వినిపించారు. మాకు తెలంగాణ పార్టీలు అవసరం లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు, జగన్ లకు కెసిఆర్ ని విమర్శ చేయాలంటే భయం అన్నారు. పోలవరం ఎత్తు తగ్గించాలని సుప్రీం

(మిగతా 2లో)

చంద్రబాబు 40 ఏళ్ల అనుభవం 40 మందిని బలితీసుకుంది

టీడీపీ అధినేత చంద్రబాబు సభలకు జనాలు స్వచ్ఛందంగా రావడం లేదని... ప్రజలను మభ్యపెట్టి సభలకు తీసుకెళ్తున్నారని మంత్రి విడదల రజని అన్నారు. జనాలను తరలించి భారీగా వచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గుంటూరులో జరిగింది టీడీపీ కార్యక్రమం కాదు, ఉయ్యూరు ఫౌండేషన్ కార్యక్రమం అని చంద్రబాబు ప్రకటించారని... కానీ, వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుసని అన్నారు.

రాష్ట్రంలో ఒక్క మహిళ కూడా చంద్రబాబుకు అనుకూలంగా లేరని చెప్పారు. చంద్రబాబు తన 40 ఏళ్ల అనుభవంలో 40 మంది ప్రాణాలను బలితీసుకున్నారని అన్నారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడొద్దని ఆయనకు సూచిస్తున్నామని చెప్పారు. తొక్కినలాట ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్సను అందిస్తున్నామని... కొందరికి ఇంకా పరిహారం అందలేదని, వారికి కూడా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

మీ బిడ్డగా మీకిచ్చిన హామీని నిలబెట్టుకున్నా: సీఎం

తూర్పు గోదావరి: పింఛన్లు పెంచుకుంటూ పోతామన్న హామీని మీ బిడ్డగా నిలబెట్టుకున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. రాజమండ్రిలో పింఛన్ లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

పింఛన్లు కేవలం వృద్ధులకు మాత్రమే కాదు.. రకరకాల సమస్యలతో బాధపడుతున్న అర్హులైన వాళ్లందరికీ అందుతున్నాయి. ప్రభుత్వం తరపున పేదలకు అందిస్తున్న ఆ పెన్షన్ సాయం దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో అందడం లేదని, అది మీ బిడ్డ పరిపాలనలోనే జరుగుతోందని సీఎం జగన్ సగర్వంగా ప్రకటించుకున్నారు. కొత్తగా మరికొందరికి పింఛన్లు జాబితాలో చేర్చామని, అందుకోసం నిధులను సైతం ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేశారు. కొత్తగా బియ్యం కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు వలంటీర్లు ఇంటికి వెళ్లి మరీ అందిస్తున్నారని ఆయన ప్రకటించారు.

పింఛన్లు రూ. 2,500 నుంచి రూ.2,750కి పెంచాం. ఖర్చుకు వెనకాడకుండా లబ్ధిదారుల సంక్షేమం కోసం పాడుపడుతున్నాం. గత ప్రభుత్వంలో కేవలం 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ అందేది.. మేం అధికారంలోకి వచ్చాక ఆ సంఖ్య పెరిగింది. ఇప్పుడు ఏకంగా 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నాం. గత ప్రభుత్వంలో పెన్షన్ల కోసం చేసిన ఖర్చు కేవలం రూ.400 కోట్లు. ఈ ప్రభుత్వంలో పెన్షన్లకే రూ.1,765 కోట్లు ఇస్తున్నాం. దేశంలో రూ. 2,750 నుంచి పదివేల రూపాయల దాకా పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే.

గత ప్రభుత్వంలో పింఛన్లు కావాలంటే.. జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. లంచాలు చెల్లించాల్సిన పరిస్థితి. కానీ, ఇప్పుడు గత ప్రభుత్వంలో మాదిరి పింఛన్ల విషయంలో వివక్ష లేదు, అవినీతికి తావు లేదు, కత్తిరింపులు లేవు, ఎగ్గొట్టడాలు లేవు. ఇప్పుడు.. ఎక్కడా ఎలాంటి తారతమ్యాలు లేకుండా కేవలం అర్హత అనే దాని ప్రామాణికంగా పింఛన్ అందిస్తున్న వ్యవస్థ మీ బిడ్డ హయాంలో జరుగుతోంది. ఇది మనసున్న పరిపాలన. చెడు చేసిన వాళ్లకు సైతం మంచి చేయాలనే తపనే తప్ప మరొక ఉద్దేశ్యమే కనిపించదని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడాలను గమనించాలని లబ్ధిదారులను ఉద్దేశించి సీఎం వైఎస్ జగన్ పిలుపు ఇచ్చారు.

ప్రతి అవ్వకు ఇచ్చిన మాట నిలబెట్టిన జగనన్న

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆనాటి పాదయాత్రలో ప్రతి అవ్వకు ఇచ్చిన మాట ప్రకారం వైయస్సార్ పింఛను మడము తప్పకుండా పెంచి వారికి చేయూతనందించి ప్రతి అవ్వ కలలో సంతోషాన్ని నింపిన జగనన్న చిరస్మరణీయుడు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె వి ఎం ఆర్ డి ఏ హెరిటా చిల్డ్రన్ థియేటర్లో జరిగిన వైయస్సార్ పింఛన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ పి రాజబాబు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్రమాన్ని విజయనిర్మల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ పెన్షన్

(మిగతా 2లో)

ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన జోన్-2 పరిధిలోని రెండవ జోన్ 8వ వార్డు పరిధిలో పలు ప్రాంతాలలో నిర్మిస్తున్న కొన్ని బిల్డింగ్ లను పట్టణ ప్రణాళికాధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని, ప్లానుకు విరుద్ధంగా నిర్మిస్తున్న బిల్డింగులను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్లానులు మంజూరు చేసేటప్పుడు స్థలానికి వెళ్లి ఆయా ప్రాంతాలను పరిశీలించిన తరువాత అన్ని సక్రమంగా ఉంటేనే

(మిగతా 2లో)

మహిళా లోకానికి దిక్సూచి సావిత్రిబాయి పూలే : బొత్స

విజయనగరం: సుమారు 200 ఏళ్ల క్రితమే స్త్రీ విద్యకోసం కృషి చేసిన సావిత్రి బాయి పూలే, మహిళా లోకానికి దిక్సూచి వంటివారని, రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ కొనియాడారు. కలెక్టరేట్ సమీపంలోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం ప్రక్కన ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. వాటర్ ఫౌంటెన్‌ను ప్రారంభించారు. సుమారు రూ.43.75 లక్షల ఖర్చుతో మున్సిపల్ కార్పొరేషన్ ఈ కూడలిని అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దింది.

ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిభా పూలే, అతని భార్య సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్తలుగా కొనియాడారు. మహిళలకు విద్య చెప్పించాలన్న గొప్ప ఆశయంతో, జ్యోతిభా పూలే తన భార్యను ఆనాడే, దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చి దిద్దారని అన్నారు. 200 ఏళ్ల క్రితమే మహిళల్లో చైతన్యం నింపేందుకు సావిత్రిబాయి కృషి చేశారన్నారు. ఇప్పటికీ కొన్ని దేశాల్లో తాలిబాన్లు స్త్రీవిద్యను వ్యతిరేకిస్తున్నారని, కానీ ఆనాడే మహిళలను అక్షరాస్యులను చేసి, సమాజ సంస్కరణను సావిత్రిబాయి పాటుపడ్డారని చెప్పారు. బిసి గర్వంగా తలెత్తుకొని తిరిగేలా, పూలే దంపతుల కీర్తి శాశ్వతంగా నిలిచి ఉంటుందన్నారు. పూలే దంపతుల సామాజిక సేవ, సేవాతత్వరత ప్రతిఒక్కరికీ ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. వారిని స్ఫూర్తిగా తీసుకున్న భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్, సమసమాజం కోసం పాటుపడ్డారని చెప్పారు. కోలగట్ల వీరభద్రస్వామి అంకితభావం, చిత్తశుద్ధితో, విజయనగరం పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతోందని అభినందించారు.

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, బిసి సంఘాల విజ్ఞప్తి మేరకు జ్యోతిబా పూలే విగ్రహం ప్రక్కనే, సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సావిత్రిబాయి మార్గదర్శకంలో ప్రతీఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 54 కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా, బిసిల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ, పార్టీలకు అతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే ఎత్తులబిడ్డపై రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంతాన్ని, కలెక్టరేట్

(మిగతా 2లో)

విజ్ఞానశాస్త్రంలో టాప్ టెన్ లో భారత్: ప్రధాని మోదీ

విజ్ఞానశాస్త్రానికి సంబంధించి అత్యుత్తమ దేశాల సరసన భారతదేశం కూడా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. టాప్ టెన్ దేశాల్లో భారత్ కూడా ఒకటన్నారు. ఈమేరకు మంగళవారం 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ను ప్రధాని వర్చువల్ గా ప్రారంభించి, మాట్లాడారు. మహారాష్ట్రలోని రాష్ట్ర సంత్ తుకాడోజీ మహారాజ్ నాగ్ పూర్ యూనివర్శిటీలో ఈ సదస్సు జరుగుతోంది. ఈ సదస్సులో ప్రధాని వర్చువల్ గా మాట్లాడుతూ.. విజ్ఞానశాస్త్రంలో భారతదేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రయోగశాలల నుంచి వాడకంలోకి వచ్చినపుడు మాత్రమే సైన్స్ ప్రయత్నాలు ఫలిస్తాయన్నారు.

సైన్స్ లో ప్రపంచంలోని టాప్ 10 దేశాల్లో భారత్ కూడా ఉండడం మనందరికీ గర్వకారణమని ప్రధాని చెప్పారు. 21వ శతాబ్దంలో డేటా, టెక్నాలజీలే భారత దేశ విజ్ఞానశాస్త్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళతాయని చెప్పారు. కాగా, సమాజంలో మహిళల భాగస్వామ్యం పెరగడం సైన్స్ పురోగతికి నిదర్శనమని చెప్పారు. స్టార్టప్ ల విషయంలో ప్రపంచంలోనే తొలి 3 దేశాల్లో భారత్ ఒకటని మోదీ చెప్పారు.

గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ లో 2015లో మన దేశం 81 స్థానంలో ఉండగా.. 2022లో 40వ స్థానానికి చేరుకున్నామన్నారు. కాగా, నూతన

(మిగతా 2లో)

ఏపీలో 8న అమిత్ షా టూర్ ఖరారు

ఏపీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన ఖరారైంది. రాష్ట్రంలోని రెండు జిల్లాల్లో ఒకే రోజు బిజి బిజి కార్యక్రమాలతో గడిపేందుకు జనవరి 8న షా ఏపీకి వస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలకు ఆయన కీలక దిశానిర్దేశం చేయబోతున్నారు. అలాగే బహిరంగసభలోనూ మాట్లాడబోతున్నారు.

ఏపీలో అమిత్ షా పర్యటన జనవరి 8న ఒక్కరోజు కొనసాగనుంది. జనవరి 8న కర్నూలుకు చేరుకోనున్న అమిత్ షా, నగరంతో పాటు అనంతరం పుట్టపర్తిలోనూ పర్యటించబోతున్నారు. ఉదయం 11.15కు కర్నూల్లో అమిత్ షా బహిరంగసభ ఏర్పాటు చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో జరిగే సభలో అమిత్ షా ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా ఏపీకి సంబంధించి అమిత్ షా ఏం మాట్లాడబోతున్నారనేది ఉత్కంఠ రేపుతోంది. అలాగే ఈ సభ ముగియగానే మధ్యాహ్న భోజనం ముగించుకుని శ్రీ సత్యసాయి జిల్లాలోకి అమిత్ షా అడుగు పెడతారు.

మధ్యాహ్నం 1:30 గంటలకి పార్టీ కార్యకర్తలతో అమిత్ షా భేటీ కాబోతున్నారు. మధ్యాహ్నం 3గంటలకి పుట్టపర్తిలో బీజేపీ నేతలతో అమిత్ షా బహిరంగ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. అనంతరం సాయంత్రం 4:30కి పుట్టపర్తి సాయిబాబా ఆశ్రమాన్ని అమిత్ షా సందర్శించనున్నారు. ఈ తర్వాత పుట్టపర్తిలో సాయంత్రం 5 గంటలకు పార్టీ కార్యకర్తలతో అమిత్ షా భేటీ అవుతారు. దీంతో అమిత్ షా టూర్ ముగియనుంది. అనంతరం షా ఢిల్లీకి బయలుదేరి వెళ్లిపోతారు. అసలే ఏపీలో మూడు రాజధానుల వ్యవహారం ఓవైపు, ముందస్తు ఎన్నికల ఊహాగానాలు మరోవైపు సాగుతున్న నేపథ్యంలో షా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

జర్నలిస్టుల క్రీడలు అభినందనీయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నిరంతరం సమాజానికి సేవలందించే జర్నలిస్టులకు క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమని గ్రేటర్ కమిషనర్ పి.రాజాబాబు కొనియాడారు. ఈ క్రీడలు దేశంలో ఇతర ప్రాంతాలకు ఆదర్శనీయంగా నిలుస్తాయన్నారు. మంగళవారం ఇక్కడ పోర్టు అవుట్ డోర్ మైదానంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం, సిఎంఆర్, విస్టా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌కు కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాను అనేక ప్రాంతాల్లో పనిచేసినప్పటికీ ఇంత పెద్ద మొత్తంలో జర్నలిస్టుల క్రీడలను నిర్వహిస్తుండటం విశాఖలోనే చూసానన్నారు. అయితే క్రీడల వల్ల శారీరక దేహదారుఢ్యం మెరుగుపడటంతో పాటు, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మహా విశాఖ నగర పాలక సంస్థ అభివృద్ధిలో జర్నలిస్టులే ముఖ్య భూమిక పోషిస్తున్నారన్నారు. తాము చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రాజెక్టులు ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయడంతో పాటు, అనేక సర్వేల్లోనూ జీవీఎంసీ ముందు వరసలో నిలవడానికి మీడియా సహకారం మరువరానిదన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు చెందిన ప్రముఖ బాక్సింగ్ కోచ్ మానస పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల క్రీడల్లో తనను భాగస్వామ్యం చేయడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తమ సభ్యులకు నిరంతరం అన్ని సంక్షేమ కార్యక్రమాలు అందజేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ క్రీడా సంబరాలు పది రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. 5 నుంచి 12 వరకు నిర్వహించనున్న మెగా క్రికెట్ టోర్నీలో భాగంగా పలువురు ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఫోరం కార్యదర్శి దాడి రవికుమార్, ఉపాధ్యక్షుడు, మీడియా అవార్డుల కమిటీ చైర్మన్ ఆర్,. నాగరాజు పట్నాయక్‌లు, మాట్లాడుతూ క్రీడా సంబరాలను పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తామన్నారు. ఇందుకు సభ్యులంతా సహకారం అందించాలని కోరారు. విస్టా అధ్యక్షుడు

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

కెసిఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి : జివిఎల్

కోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన మీరు పోలవరం పూర్తి చేస్తామని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. ఆంధ్రలో రోడ్లు పై రాలి లు సభలు నిషేధించడం కొంత కాలం అయినా అమలు చేయాలని కోరారు. ప్రతి పక్షాలను అడ్డు కోవడానికి ఈ నిబంధన ఉపయోగిస్తే ప్రజలే అడ్డుకుంటారు. పార్టీలు స్వీయ నియంత్రణ కూడా చేయాలన్నారు. ఆంధ్రా లో కుల రాజకీయం చేయాలని చూస్తున్నారు. మీడియా సమావేశం లో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎం రవీంద్ర గారు, ఉపాధ్యక్షుడు దిలీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అవ్వకు ఇచ్చిన మాట నిలబెట్టిన జగనన్న

కానుక తో వృద్ధులకు, వితంతవులకు, దివ్యాంగులకు తో పాటు సీఎం జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న వై యస్ ఆర్ పెన్షన్ కానుక పథకం భరోసా ఇస్తుందని అలాగే ఆనాటి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి అవ్వకు వైయస్సార్ పింఛన్ కానుకను అందలంచలుగా పెంచుతూ నేడు రూ. 2750 లకు పెంచుతూ జనవరి నెలలో వారికి అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట ఇస్తే మడము తిప్పరని విశాఖ నగరాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేయడమే కాకు సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా చేస్తూ ప్రజల మనలను పొందుతున్నారని పేర్కొన్నారు. నేడు వైయస్సార్ పెన్షన్ కానుక నగరంలో సుమారు 1.6 లక్షల మందికి నూతనంగా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని వారికి సుమారు ప్రతినెల 45 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుభద్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ యు సి డి పాపు నాయుడు పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టండి

ప్లాను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎంవిపి గ్రీన్ షీల్డ్ అపార్ట్ మెంట్, పరదేశిపాలెం లోని అపార్ట్మెంట్లను ప్లాన్స్ ప్రకారం నిర్మిస్తున్నదీ లేనిదీ పరిశీలించారు. భీమిలి వల్లభా ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ లే-అవుట్ ను పరిశీలించి రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ మొదలైనవి ప్లాన్ ప్రకారం ఉన్నవీ లేనివీ పరిశీలించారు. అలాగే వంద ప్లాట్లు దాటిన అపార్ట్మెంట్లకు చుట్టూ ఖాళీ స్థలం, ఎస్టిపి ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆక్యుపన్సీ సర్టిఫికెట్ కోసం అమోదంకు వచ్చిన ప్లాన్లు చాల జాగ్రత్తగా పరిశీలించి భవనాలు నిర్మాణం జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో పట్టణ ప్రణాళికాధికారి సురేష్, డిసిపి పద్మజ, ఎసిపి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

మహిళా లోకానికి తిక్కొచ్చి సావిత్రిబాయి పూలే : బొత్స

వద్ద ఎన్టిఆర్ విగ్రహ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దళవారీగా అన్ని కూడళ్లను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. జ్యోతిబా పూలే విగ్రహం ఉన్న ప్రాంతానికి, పూలే జంక్షన్‌గా నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు.

జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ, ఆడపిల్ల చదువుకుంటే, ఆ కుటుంబంతోపాటు సమాజం కూడా వికసిస్తుందని అన్నారు. స్త్రీ విద్యకు ప్రతిఒక్కరూ సహకారాన్ని అందించాలని కోరారు. దేశంలో మొట్టమొదటి సారిగా, మహిళల విద్యాబోధనకు శ్రీకారం చుట్టిన సావిత్రిబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సుమారు ఏడాది క్రితం విగ్రహం అనుకున్నామని, కార్యరూపం దాల్చినందుకు ఆనందంగా ఉందని అన్నారు. విజయనగరం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు.

ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, సావిత్రిబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా బిసిల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు. భర్త జ్యోతిబా పూలే ఆశయాల సాధనకు చేదోడుగా ఉంటూ, మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. పట్టణాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తూ, డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తనదైన ముద్ర వేశారని అన్నారు.

కార్యక్రమంలో జెడిపి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు ఇసరపు రేవతీదేవి, కోలగట్ల శ్రావణి, డిసిసిబి చైర్మన్ వేచలపు చినరామునాయుడు, మాజీ ఎంఎల్సి గాదె శ్రీనివాసులనాయుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, ముద్దాడ మధు, ఆశపు వేణు, సూర్యనారాయణరాజు తదితర నాయకులు, 35 బిసి సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

విజ్ఞానశాస్త్రంలో టాప్ టెన్ లో భారత్: ప్రధాని మోదీ

అవిష్కరణలతో శాస్త్ర సాంకేతిక రంగాన్ని మరింత బలోపేతం చేయాలని శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు.

జర్నలిస్టుల క్రీడలు అభినందనీయం

ఉమాశంకర్‌బాబు, క్రీడల వివరాలు, చేపడుతున్న కార్యక్రమాలను తెలియజేశారు.

ఉత్సాహంగా ప్రారంభం ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్ ప్రారంభంలో భాగంగా తొలుత కమిషనర్ గాలిలోకి బెలూన్లు ఎగరవేసి అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వివిధ వాయిద్యాల నడుమ వందలాది మంది జర్నలిస్టులు అత్యంత ఉత్సాహంగా ఈ సంబరాల్లో పాల్గొన్నారు. పలువురు జర్నలిస్టులు ఉత్సాహంగా ఆటపాటలతో సందడి చేశారు. తొలి రోజు నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ హోరాహోరీగా సాగింది. నాలుగు జట్లుగా 44 మంది జర్నలిస్టులు ఇందులో పాల్గొన్నారు. పురుష, మహిళలకు వంద, రెండు వందల మీటర్ల పరుగుపందం, హైజంప్, లాంగ్ జంప్‌తో పాటు వివిధ పోటీలు నిర్వహించారు. పోరం సభ్యులు ఇరోతి ఈశ్వరరావు, దొండా గిరిబాబు, ఎంఎస్ఆర్ ప్రసాద్, పి. దివాకర్, డేవిడ్, పి. వరలక్ష్మి, మాధవరావు, గయాజ్, శేఖర్ మంత్రి,విస్తా ప్రతినిధులు ప్రకాశ్‌తో పాటు, వివిధ అసోసియేషన్లకు చెందిన 45 మంది ఈ పోటీలను సమర్థవంతంగా నిర్వహించారు.

ఈ నెల 8న గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లాలో ఈ నెల 8న జరిగే ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో కలెక్టర్ కృతికా శుక్లా.. డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణపై సమన్వయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గండేవల్లి మండలం, సూరంపాలెంలోని ఆదిత్యా విద్యా సంస్థల ప్రాంగణంలోని ఏడు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 4,782 అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. పరీక్ష ఉదయం 10 గం. నుంచి 12 గం. వరకు అదే విధంగా మధ్యాహ్నం 2 గం. నుంచి 4 గం. వరకు జరుగుతుందన్నారు. గ్రేస్ పీరియడ్‌తో కలుపుకొని ఉదయం 9.45 గం. వరకు, మధ్యాహ్నం 1.45 గం. వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని.. సీసీటీవీల నిఘాకు చర్యలు తీసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూం నుంచి ప్రశ్నపత్రాలు, ఓఎంఆర్ షీట్లు తరలించడం దగ్గరి నుంచి చివరి వరకు ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రం కోడ్, గది, సీటింగ్‌కు సంబంధించిన వివరాలు అభ్యర్థులకు స్పష్టంగా తెలిసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేయాలని సూచించారు. గర్భిణీలు, అంధులు వంటి వారికి గ్రౌండ్ ఫ్లోర్లో పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సైట్ అవసరమైన వారికి అందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. పరీక్ష గదిలోకి హాల్ టికెట్, గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పెన్‌ను మాత్రమే అనుమతించాలని.. స్మార్ట్ వాచ్, క్యాలిక్యులేటర్ వంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను అనుమతించకూడదని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్, పశు సంవర్ధక అధికారి డా. సూర్యప్రకాష్, సాంఘిక సంక్షేమ అధికారి జె.రంగలక్ష్మీదేవి, డీపీవో ఆర్.విజర్ తదితరులు హాజరయ్యారు.

స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉక్కు కర్మకారాన్ని విక్రయించేందుకు కేంద్రం పావులు కదుపుతోందని, కర్మాగారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని కమిటీ చైర్మన్లు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్ అన్నారు. ఉక్కు కర్మాగార ప్రైవేటీకరణను అడ్డుకోవాలని పోరాట కమిటీ చైర్మన్లు ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్ నేతృత్వంలోని కమిటీ సభ్యులు మంగళవారం మిందిలోని మంత్రి గుడివాడ అమర్నాథ్ క్యాంప్ కార్యాలయంలో కలుసుకొని వినతి పత్రాన్ని సమర్పించారు. ఉక్కు కర్మాగారం సాధనకు 32 మంది ప్రాణత్యాగం చేశారని, 52 మంది శాసనసభ్యులు ఏడుగురు పార్లమెంటు సభ్యులు తమ సభ్యత్వాలకు రాజీనామాలు చేసి పోరాటంలో పాల్గొన్నారని ఆదినారాయణ మంత్రి అమర్నాథ్ కు వివరించారు. 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నడుస్తూ లాభాలను ఆర్జిస్తున్న ఈ కర్మాగారాన్ని ప్రైవేటీకరించడం తగదని ఆయన అన్నారు. ఇప్పటికే దీనిపై రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, కార్మిక సంఘాలు 682 రోజులుగా ఉద్యమం చేస్తున్నారని, లోక్ సభ, రాజ్యసభ సభ్యులు స్టాంట్ ప్రైవేటీకరణ నిరసిస్తూ పార్లమెంటులో తమ గళాన్ని వినిపించినా, ప్రభుత్వ నిర్ణయంలో మార్పు రాలేదని అన్నారు. ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వం ఈ నెలలో నిర్ణయం తీసుకోనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రైవేటీకరణను నిలిపివేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్ కోరారు. దీనిపై మంత్రి అమర్నాథ్ స్పందిస్తూ, ఈ విషయాన్ని తాను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు.

మంత్రి అమర్నాథుని కలిసిన వారిలో వై.టీ. దాసు, వై. మస్తానప్ప ఎన్.రామచంద్రరావు, రామకృష్ణ వి.రామ్మోహన్రావు, బి.పైడిరాజు, డి.నాయుడు, మంగ వెంకట్రావు, ఎం.పరదేశి, పిట్టాల డ్డి తదితరులు పాల్గొన్నారు.

టి టి డి చైర్మన్ వై వి సుబ్బా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టిడ్కో చైర్మన్

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): టి టి డి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి కి మర్యాద పూరకంగా నూతన సంవత్సరకు భాకాంక్షలు ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్తెలియజేసారు.పర్యటనలో భాగంగా నేడు టిడ్కో రాష్ట్ర కార్యాలయములో రాష్ట్ర అధికారుల జరిపిన నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని తదుపరి తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై.వి.సుబ్బా రెడ్డి ని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఏ.పి.టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ .సి.హెచ్ శ్రీధర్ (ఐ.ఏ.ఎస్) టిడ్కో ఇంజనీరింగ్ అధికారులు రాష్ట్ర ఎస్.ఎల్.టి.సి మరియు సి.ఎల్.టి.సి సభ్యులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొంటూ కేక్ ను కట్ చేస్తూ వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.శదుపరి .వై.వి.సుబ్బారెడ్డి ఛైర్మన్ ని ఆత్మీయంగా పలకరిస్తూ టిడ్కో హౌసింగ్ పై చేస్తున్నటువంటి కృషినీ అభినందించడం జరిగింది.పై కార్యక్రమం లో టిడ్కో డైరెక్టర్ లు రామవరాపు నాగేశ్వరమ్మ లు పాల్గొన్నారు.

జిల్లాలో 2లక్షల 18వేల మందికి పించను పెంపు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లాలో 2లక్షల 18 వేల 531 మందికి పెంచిన పింఛన్లు వివిధ కేటగిరీలలో రూ.2750 ల చొప్పున మొత్తం రూ 60 కోట్ల 9 లక్షల 60 వేల 250 లు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి రాజమండ్రి సభలో పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధికారులు లబ్ధిదారులు చూశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెంచిన పింఛన్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పింఛన్ల పెంపును పొందిన వారిలో వృద్ధులు 1,43,141 మంది వితంతువులు 60,337 ఒంటరి మహిళలు 5,780 మత్స్యకారులు 3,265 చేనేత పనివారు 2,623 కల్లు గీత పనివారలు 2,328 మంది కాగా 1057 మంది సాంప్రదాయ చర్మకారులకు వర్తించిందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 6,718 మందికి వివిధ కేటగిరీ పింఛన్లు కొత్తగా మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. వీరిలో 2,903 మంది వితంతువులు 2,178 వృద్ధులు 1,204 దివ్యాంగులు 178 మంది మత్స్యకారులు 102 కల్లుగీత పనివారు 66 దప్పు కళాకారులు 46 సాంప్రదాయ చర్మకారులు 31 మంది ఒంటరి మహిళలు, నేత పనివారు 10మంది ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఎ పి. డి. లక్ష్మిపతి, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి మంజుల వాణి, డిఎల్ డిఎ ఉదయశ్రీ పించను లబ్ధిదారులు పాల్గొన్నారు.

స్వర్గీయ పీవీ చలపతిరావు అంతిమ యాత్ర కు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తన తండ్రి స్వర్గీయ పీవీ చలపతిరావు అంతిమ యాత్రకు వచ్చి, ధైర్యం చెప్పిన వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, వివిధ సంస్థల అధినేతలకు ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేసారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున తమ తండ్రి సేవలను గుర్తించి ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడానికి అనుమతులు జారీచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఆలాగే ప్రభుత్వ అధికార ప్రతినిధులకు, పోలీసు అధికారులకు ,పత్రికా సోదరులకు.బీజేపీ పార్టీ శ్రేణులకు,సంఘ్ బందువులుకు తన కుటుంబ సభ్యుల తరుపున మాధవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

జయపురం మహారాణి అంత్యక్రియలు పూర్తి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఒడిశాలోని జయపురం చివరి మహారాణి ,వి. మాడుగుల మాజీ ఎమ్మెల్యే రమాకుమారిదేవి(93) అంత్యక్రియలు నిరాడంబరంగా జరిగాయి. సోమవారం తన రాజ భవనం మోతీ ప్యాలెస్ లో ఆమె తుది శ్వాస విడిచారు. మహారాజా విక్రం దేవ్ సోదరుడు రామకృష్ణ చంద్ర దేవ్ భార్య అయిన రమా కుమారి దేవి 1962లో ఉమ్మడి విశాఖ జిల్లాలోని వి. మాడుగుల నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే పోటీ చేసి గెలి చారు. ఆమె పాలించిన 1951-52 సమయంలో మోతీ ప్యాలెస్ (జయపురం) హవా మహల్ నిర్మించారు.ఆమె అంత్యక్రియ యిలు చందన్వాదలోని రాజ శ్మశానంలో రాజవంశీయులు యువరాజ్ విశ్వేశ్వర చంద్ర ఛూడ్ దేవ్, మహారాణి సారికాదేవి, చేతులు మీదుగా జరిగాయి.జయపురం జిల్లా కలెక్టర్ తో పాటు కిషన్ రాథోడ్, ఝారి పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారత్ లో కరోనా కేసుల్లో స్వల్ప పెరుగుదల

భారత్ లో కరోనా సూపర్ వేరియంట్ ఎక్స్ బీబీ 1.5 కలకలం కొనసాగుతోంది. ఇప్పటికే ఒమిక్రాన్ సబ్ వేరియంట్ బీఏ5-7 ఉనికి వెల్లడైన నేపథ్యంలో ఇప్పుడీ సూపర్ వేరియంట్ ఆందోళన కలిగిస్తోంది. ఇది ఇతర కరోనా వేరియంట్లుతో పోల్చితే 120 రెట్లు అధిక వేగంతో వ్యాపిస్తుంది. ఈ నేపథ్యంలో, గత రెండు వారాలుగా దేశంలో కరోనా కేసులపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఊరట కలిగించే అంశం ఏమిటంటే, చైనా, అమెరికా తదితర దేశాలతో పోల్చితే భారత్ లో కరోనా వ్యాప్తి చాలా తక్కువ స్థాయిలో ఉంది. అయితే, గతవున వారంలో దేశంలో కరోనా కేసుల సంఖ్యలో స్వల్ప పెరుగుదల నమోదైంది. అంతకుముందు వారం 1,219 కేసులు నమోదు కాగా, గత వారం 1,526 కొత్త కేసులు వెల్లడయ్యాయి. రాష్ట్రాల్లో కరోనా కేసుల తీరు చూస్తే అత్యధికంగా కర్ణాటకలో 276 కేసులు నమోదయ్యాయి. ఇక, కరోనా మరణాల విషయానికొస్తే... 2020 మార్చి తర్వాత తొలిసారిగా కరోనా మృతుల సంఖ్య సింగిల్ డిజిట్ కు దిగొచ్చింది. డిసెంబరు 26-జనవరి 1 మధ్యన కేవలం ఆరుగురు మాత్రమే మరణించారు.

బుధవారం 04-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
పుష్య మాసం

తిథి : శు. త్రయోదశి రా. 12.01
నక్షత్రం : రోహిణి రా. 07.27
వర్జ్యం : ఉ. 11.23 ల 01.04 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

రుణ ప్రణాళికల ప్రతిపాదనలపై జేసీ సమీక్ష

విజయనగరం: సామాన్య ప్రజలు, రైతుల ఆర్థిక అవసరాలు తీర్చే విధంగా రూపొందించే రుణ ప్రణాళికలకు సంబంధించిన ప్రతిపాదనలపై జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ వివిధ విభాగాల అధికారులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో మంగళవారం సమీక్ష నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించాలని జేసీ ఈ సందర్భంగా అధికారులను, బ్యాంకుల ప్రతినిధులను ఆదేశించారు. జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ సభ్యులందరూ హాజరై వివిధ ప్రాజెక్టులకు అందించే రుణాల గురించి, సంబంధిత ప్రతిపాదనల గురించి జేసీకి వివరించారు.

సమావేశంలో ఎల్డీఎం శ్రీనివాసరావు, కేంద్ర బ్యాంకు డీఎం జానర్దన్, డీసీసీబీ డీజీఎం వాసు, వ్యవసాయ, మత్స్య, పశు సంవర్ధక శాఖల అధికారులు, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలమాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ లో వెలసిన శ్రీ పోలమాంబ అమ్మవారికి కొత్త సంవత్సరం పురస్కరించుకుని మంగళవారం ఆలయ అర్చకులు నేతృత్వంలో వేదమంత్రాల మధ్య పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పసుపు కుంకుమ, పళ్ళు పలారాలు నైవేద్యంగా సమర్పించి ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రతి మంగళవారం అమ్మవారికి గోత్ర నామాలతో పూజలు ఘనంగా నిర్వహిస్తున్నామని భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

కిల్కార్" సందేశంపై సమాచారం ఇవ్వాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గర్భిణీలు, బాలింతలు, శిశు ఆరోగ్యంపై అవగాహన కలిగించే కిల్కార్" సందేశంపై సమాచారం ఇవ్వాలని అశా కార్యకర్తలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. జగన్నాథరావు ఆదేశించారు. పార్వతీపురం మండలం పెదబొండపల్లి పిఏ యూనిట్ లో మంగళ వారం నిర్వహించిన ఆశా దే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సందర్శించారు. ఈ సందర్భంగా పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. సచివాలయాల వారీగా ప్రగతి నివేదికలను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ విధిగా విధులను సక్రమంగా నిర్వహించాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అమలు జరిపాలని ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా అందరికీ ఆరోగ్య సేవలు అందేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రులో ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పించాలని, హై రిస్క్ గర్భిణీ లను ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ కొత్తగా ప్రవేశపెట్టిన కిల్కార్ వాయిస్ ద్వారా గర్భిణీలు , శిశు ఆరోగ్యం, ఆసుపత్రి ప్రసవాలుపై మొబైల్ ఫోన్ ద్వారా సందేశాలు అందిస్తుందని వీటిపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. లెప్రసీ సర్వే, సిడి, ఎన్సిడి సర్వే మొదలగు కార్యక్రమాలపై వివరించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు , వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 04-01-2023

మన దేశంలో "అశోక చక్రవర్తి" జయంతి ఎందుకు జరుపుకోరు?

ఎంత ఆలోచించినా "సమాధానం" దొరకలేదు! మీరు ఈ "ప్రశ్నలను" కూడా పరిగణించండి! అశోక చక్రవర్తి తండ్రి పేరు - బిందుసార్ గుప్తా తల్లి పేరు - సుభద్రణి ప్రపంచవ్యాప్తంగా ఉన్న చరిత్రకారులు "గొప్ప" అనే పదాన్ని పెట్టిన "చక్రవర్తి"

ఎవరిది - "చక్రవర్తి" యొక్క రాజ చిహ్నం "అశోక చక్రం" భారతీయులు తమ జెండాలో ఉంచారు.

"చక్రవర్తి" రాజ చిహ్నం "చార్ముఖి సింహం"ను భారతీయులు "జాతీయ చిహ్నం"గా పరిగణిస్తారు మరియు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు మరియు "సత్యమేవ జయతే"ని స్వీకరించారు.

అశోక చక్రవర్తి పేరు మీద ఉన్న సైన్యం యొక్క అత్యున్నత యుద్ధ గౌరవం "అశోక చక్రం". ఇంతకు ముందు లేదా తర్వాత ఇలాంటి రాజు లేదా చక్రవర్తి లేరు"... "అఖండ భారత్" (నేపాల్, బంగ్లాదేశ్, మొత్తం భారతదేశం, పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్) యొక్క విస్తారమైన భూభాగాన్ని ఒంటరిగా పాలించిన చక్రవర్తి. అశోక చక్రవర్తి కాలంలో "23 విశ్వవిద్యాలయాలు" స్థాపించబడ్డాయి. ఇందులో తక్షశిల, నలంద, విక్రమశిల, కాందహార్ మొదలైనవి ప్రముఖమైనవి. ప్రపంచ నలుమూలల నుంచి విద్యనభ్యసించడానికి ఇక్కడికి వచ్చేవారు. -"చక్రవర్తి" పాలనను ప్రపంచంలోని మేధావులు మరియు చరిత్రకారులు భారతీయ చరిత్రలో అత్యంత "స్వర్ణ కాలం"గా పరిగణిస్తారు. "చక్రవర్తి" భారతదేశం యొక్క పాలనలో "విశ్వ గురువు". ఇది "బంగారు పక్షి". ప్రజలందరూ సంతోషంగా మరియు వివక్ష లేకుండా ఉన్నారు. వీరి హయాంలో అత్యంత ప్రసిద్ధ హైవే "గ్రేడ్ ట్రంక్ రోడ్" వంటి అనేక హైవేలునిర్మించబడ్డాయి. 2,000 కిలోమీటర్ల మొత్తం "రోడ్డు"కి ఇరువైపులా చెట్లు నాటబడ్డాయి. "సరైన్" నిర్మించబడ్డాయి. మానవుడు మానవుడే.., జంతువుల కోసం కూడా తొలిసారిగా "వైద్యగృహాలు" (ఆసుపత్రులు) ప్రారంభించ బడ్డాయి.చంపడం ఆగిపోయింది అలాంటి "గొప్ప చక్రవర్తి అశోక్" జన్మదినాన్ని తన దేశమైన భారతదేశంలో ఎందుకు జరుపు కోలేదు? లేదా సెలవు ప్రకటించలేదు? ఈ జన్మదిన వేడుకలు జరుపుకోవాల్సిన పౌరులు తమ చరిత్రను మరచిపోవడం బాధాకరం, తెలిసిన వారు ఎందుకు జరుపుకోకూడదో తెలియడం లేదు? "గెలిచినవాడు చంద్రగుప్తుడు" అని కాకుండా "గెలిచినవాడు అలెగ్జాండర్" ఎలా జరిగింది? చంద్రగుప్త మౌర్యుని ప్రభావం చూసి అలెగ్జాండర్ సైన్యం యుద్ధానికి నిరాకరించిందని అందరికీ తెలుసు. చాలా ఘోరంగా నైతికత దెబ్బతింది మరియు అలెగ్జాండర్ "వెనుక తిరగవలసి వచ్చింది". ఈ "చారిత్రక తప్పిదం"ని సరి దిద్దడానికి మనమందరం కలిసి ప్రతిజ్ఞ చేద్దాం.

దోమికోవేడం దామికోవేడమే వైసీపీ నాయకుల లక్ష్యం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత రోజు రోజుకు పెరిగితుందని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అన్నారు.

"ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమానికి భాగంగా స్థానిక 18 వ డివిజన్లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకొని జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మూడున్నరేళ్లలో జగన్ ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయంపై రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారన్నారని, తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలు కోరుతున్నారని, మూడున్నరేళ్లు జగన్ రెడ్డి పాలనతో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక సర్వనాశనం అయ్యిందని, టీడీపీ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు బాసటగా నిలిచిందని, వ్యవస్థలన్నీ మళ్లీ బాగుపడాలంటే అంతా కలిసి చంద్రబాబును ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, డివిజన్ నాయకులు బొడ్డు శివాజి, మామిడి శ్రీను, మల్లాడి నాగరాజు, ఏతాని నాగేశ్వరరావు, మల్లాడి ప్రసాద్, సంఘాని సూరిబాబు, కోనాడ సత్యనారాయణ, మల్లాడి ప్రసాద్, కాలాడి సంతోష్, బొడ్డు శివప్రసాద్, మోస తాతారావు, తాడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నెం. eT-WAT-South-36-2022, తేదీ. 26.12.2022

పని పేరు: (1) వాల్తేరు డివిజన్ నందు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/MYD/వాల్తేరు వారి పరిధిలో పంతెన నెం. VSP-8A మరియు VSP-8S పైన ప్రస్తుతమున్న 184 మీటర్ల పొడవుకు/జంటలు పడిన స్టీల్ చానల్ స్ప్రేయరును కొత్త గాల్వనైజ్డ్ స్టీల్ H-టమ్ స్ప్రేయర్ తోటి తూర్ పార్శ్వ చానల్ స్టీల్ రీయూజబుల్ (TBCSR)H-టమ్. (2) వాల్తేరు డివిజన్ నందు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/MYD/వాల్తేరు వారి పరిధిలో పంతెన నెం. 752-253 స్పీరర్లు, పంతెన నెం. 14A-23 స్పీరర్లు, పంతెన నెం. 14S-23 స్పీరర్లు మరియు పంతెన నెం. VSP-747-33 స్పీరర్లు, పైన ప్రస్తుతమున్న 332 మీటర్ల పొడవుకు/జంటలు పడిన స్టీల్ చానల్ స్ప్రేయరును కొత్త గాల్వనైజ్డ్ స్టీల్ H-టమ్ స్ప్రేయర్ తోటి తూర్ పార్శ్వ చానల్ స్టీల్ రీయూజబుల్ (TBCSR)H-టమ్.

సుమారు పని విలువ: ₹ 1,34,10,338.35, బయానా: ₹ 2,17,100/-.

పని పూర్తి చేయుట కాలం: 12 (పన్నెండు) నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 17.01.2023కి 1330 గంటలకు

మరిన్ని వివరాలకు మామూలుగా ఇ-టెండర్లకు సంబంధించిన మార్గదర్శకాలు మరియు సంబంధిత వెబ్సైట్ / కార్యాలయ నోటీసు బోర్డులో లభ్యమవుతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.irep.gov.in వెబ్సైట్ నందు లభ్యమవుతుంది. మార్పు లేదా రద్దును చదివినట్లు ఈ టెండరుకు సంబంధించి పైన పేర్కొన్న మార్పులు/సవరణలు కోసం మీరు మరియు మరియు తేదీకి 15 (పదహారు) రోజులు ముందుగా ఈ టెండరుకు బహిరంగపరిచి చూడబడునందున దయచేసి గమనించగలరు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-867/N/22-23

కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి : ఉమ్మిడి సుజాత

అరిలోవ, (విశాఖ సమావారమ్): మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్ ఆధ్వర్యంలో అరిలోవలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే, 1831 జనవరి 3 న జన్మించిన భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావ్ పూలే గారి భార్య కూడా అని అన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని అన్నారు. కుల వ్యవస్థకు, వితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రులు, అస్పృశ్యులు, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామూహక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని అన్నారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందని అన్నారు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు, కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి మహిళలను చైతన్యపరచడానికి 1852లో మహిళా సేవామండల్ అనే మహిళా సంఘాన్ని కూడా స్థాపించిందని, లింగ సమస్యలకు తోడుగా, కుల వితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారత కోసం ఈ సంస్థ కృషిచేసిందని అన్నారు. మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినాదించినది సావిత్రిబాయి పూలే గారి చిత్రపటానికి నివాళి లర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి %చీ% సుబ్బలక్ష్మి, బీజేపీ జిల్లా కార్యదర్శి దూసి రాణి, బీజేపీ మహిళా కార్యవర్గ సభ్యురాలు రోహిణి, సావిత్రిబాయి మహిళా పొదుపు సంఘ సభ్యులు సంఘం ప్రెసిడెంట్ లక్ష్మీదేవి మరియు సెక్రెటరీ సుమిత్ర పాత్రో తదితరులు పాల్గొన్నారు.

గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల మేళాను జయప్రదం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల మేళాను జయప్రదం చేయండి అని భారత్ జాతీయ కిసాన్ సంగ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం బీచ్ రోడ్లోని గాది రాజు ప్యాలెస్ లో మేళా గౌరవ అధ్యక్షులు పి ఎల్ ఎన్ రాజు కొబ్బరి కాయ కొట్టి పనుల ప్రారంభం చేశారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ ఈ నెల 6 వ తేదీ నుండి 9వ తేదీ వరకూ జరిగే మేళాను జయప్రదం చేయమని కోరారు. ప్రకృతి ఆధారిత పంటలు, ఉత్పత్తులు, ఔషధ మొక్కలు, విత్తనాలు లభిస్తాయని అన్నారు. నాలుగు రోజులు జరిగే ఈ మేళాకు ప్రకృతి ఆధారంగా, గో ఆధారంగా పంటలు పండించే రైతులు, ప్రకృతి ఆధారిత పంటలు వాళ్ల దగ్గర ఉన్న ఉత్పత్తులు తీసుకు వస్తారన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యనిట్లు పెట్టుకో దలచిన వారు సైతం ఈ కార్యక్రమానికి విచేయమని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త అశోక్ కుమార్, విశాఖ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీస్ చైర్మన్ పేర్ల రామకృష్ణ, రైతు మిత్ర ప్రతినిధి దాట్ల వర్మ సంకల్ప ఆకుల చలపతి రావు, సత్వా మధుసూదన రెడ్డి, బోన్సాయ్ జి ఎస్ ఎన్ రాజు, గ్రీన్ క్లైమేట్ టీమ్ జె వి రత్నం, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా పాస్పోర్ట్ సెల్ జిల్లా స్పెషల్ బ్రాంచి కార్యాలయం ప్రారంభం

పార్వతీపురం, (విశాఖ సమావారమ్): పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు., ఐ. పి. యస్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ నందు పాస్పోర్ట్ సెల్ ను నూతనంగా ప్రారంభించారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు., ఐ.పి.ఎస్. జిల్లాలో నూతనంగా పాస్పోర్ట్ సెల్ ను జిల్లా స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో ప్రారంభించారు. స్పెషల్ బ్రాంచ్ సీఐ నేతృత్వంలో సిబ్బందితో అదునూతన కంప్యూటర్స్ తో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ కొత్త సంత్సరం నుండి పాసుపోర్ట్ వెరిఫికేషన్ నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సెల్ నందే జరుగునని తెలిపారు.ఈ కార్యక్రంలో పార్వతీపురం మన్యం జిల్లా అదనపు ఎస్పీ డా ఓ. దిలీప్ కిరణ్ జిల్లా డీస్పీ లు, సీఐ లు, ఎస్ఐ లు జిల్లా స్పెషల్ బ్రాంచ్ మరియు జిల్లా పాస్పోర్ట్ సెల్ ఇంచార్జి సీఐ ఎన్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేజీబీవీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

గుర్ల: ఈరోజు గుర్ల మండల కేంద్రం కేజిబివీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసే ఘన నివాళులర్పించిన జిల్లా పరిషత్ వైర్ పర్సన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారు అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గౌరవ జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మాట్లాడుతూ.. సుమారు 190 సంవత్సరాల క్రితం భారత దేశ మొట్టమొదట మహిళా అధ్యాపకురాలుగా మహిళా అభ్యున్నతకై పాటుపడిన గొప్ప స్త్రీ మూర్తి స్వర్గీయ సావిత్రిబాయి పూలే గారిని మహిళలు ఇంటికే పరిమితం కాకుండా సమాజంలో కూడా ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని ఆలోచనలతో అనేక పోరాటాలు చేస్తూ మహిళలకై ప్రత్యేక హాస్టల్లో పాఠశాలలో ఏర్పాటు చేసిన ఘనత ఆమెది అని తెలిపారు.

నేటితరం విద్యార్థులు సావిత్రిబాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పేద విద్యార్థుల కోసం విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలో నాడు నేడు మొదలుకొని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ విద్య, గోరుముద్ద, విద్యాదేవన కిట్లు వంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో విద్యార్థులందరూ ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అర్బన్ఎంపీపీ స్వామి నాయుడు గారు,పలాస వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కె.వి సూర్యనారాయణ రాజు (పులి రాజు), ఎంపీపీ పొట్నూరు ప్రమీల సన్యాసి నాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు చిన్నారావు, తోట తిరుపతిరావు, మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు, పాఠశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పింఛన్ వారోత్సవాలు ప్రారంభం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో పింఛన్ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం రాజమహేంద్రవరంలో పింఛన్ వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో పార్వతిపురంలో ఏర్పాటు చేశారు. ఇందులో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మునిసిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, డిఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పీ.కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ప్రస్తుతం ఉన్న కొత్త పింఛన్లు మంజూరుతో 142476 కు మొత్తం పింఛన్లు చేరాయి. ఇందు కోసం ప్రభుత్వం 39 కోట్ల రూపాయలను వ్యయం చేస్తుంది. గతంలో జిల్లాలో 138695 పింఛన్లు ఉండేవి. ఇప్పటివరకు విచారణ జరిపి 5781 పింఛన్లను నిర్ధారణ చేశారు. ఇంకా పింఛన్ విచారణ జరుగుతుంది. విచారణ అనంతరం పింఛన్ల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా గిరి మిత్ర సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నవరత్నాలులో భాగంగా పింఛన్ పెంపుదల పోస్టర్ లను ఆవిష్కరించారు. పెరిగిన పింఛన్ చెక్కులను లాంచనంగా అందజేశారు.పార్వతీపురం మండలం క్రిష్ణపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి మహాలక్ష్మి తన అభిప్రాయం వ్యక్తం చేస్తూ నేను నా కుటుంబం కూలీ నాలి చేసుకొంటూ జీవితం సాగిస్తున్నామని, నాకు పెన్షన్ కొత్త గా మంజూరు అవటం సంతోషంగా ఉందన్నారు. ఈ పెన్షన్ డబ్బులతో నాకు కావలసిన మందులు, నాకు కావలసిన టిఫిన్, చిన్న చిన్న అవసరాలకు ఎవరి మీద ఆధరపడకుండా ఎవరి దగ్గర చేయి దాపకుండా నా పెన్షన్ డబ్బులతో ఖర్చు పెట్టు కొవడం సంతోషంగా ఉందనగాం. జగనన్న రుణ మాఫీ కింద రూ.36 వేలు అందిందని, చేయూత వచ్చిందని, మనవరాలికి అమ్మ ఒడి అందిందని జగనన్న తోడు క్రింద 10.వేల రూపాయలు అందిందని ఇంతకన్నా సంతోషం ఏముంటుంది అని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేసింది.పార్వతీపురం మండలం కృష్ణపల్లి గ్రామానికి చెందిన పూసర్ల ప్రభ మాట్లాడుతూ నాకు కొత్తగా పెన్షన్ మంజూరు కావడం సంతోషంగా ఉందని, దీని ద్వారా నా అవసరాలకు ఎవరు మీద ఆధారపడకుండా గౌరవంగా బ్రతుకుతూ కావలసిన మందులు వస్తువులు కొనుక్కోవడం జరుగుతుందని అన్నారు. ఆసరా పథకం క్రింద 7, 350 వేల రూపాయలు అందాయని, డ్వాక్రా రుణ మాఫీ జరిగింది అని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేసింది.

పార్వతీపురం పట్టణానికి చెందిన పి. శ్యామల నాకు 5గురు పిల్లలు. ఎవరి బ్రతుకు వారు బ్రతుకుతున్నారు. నన్ను ఎవరు పట్టించుకోరు. కాని జగనన్న దయవలన పెన్షన్ రావడం సంతోషంగా ఉంది. ఋణ మాఫీ క్రింద 12 వేలు అందాయని, మా రెండో పాపకి చేయూత క్రింద 35 వేల రూపాయలు అందాయని, మనవడికి అమ్మఒడి క్రింద 15 వేల రూపాయలు అందాయని ఈ ఇంతకన్నా సంతోషం ఏముంటుందని మాకు సంక్రాంతి ముందుగానే వచ్చిందని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేసింది.

పార్వతీపురం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సి. హెచ్.పార్వతీశం తన మనోగతాన్ని వ్యక్తం చేస్తూ నేను చాలా ఏళ్ల నుండి ప్రయత్నం చేస్తున్నా రాని పెన్షన్ ఇప్పుడు రావడం సలాసంతోషంగా ఉందని అన్నారు. నేను వికలాంగుడినని ఒక గేదెను మేపుకొంటు దానితో వచ్చే ఆదాయంతో జీవితం గడుపుతున్నానని ఇప్పుడు ఆ బాధ లేదని సంతోషాన్ని వ్యక్తం చేశారు. మనవడికి విద్యా దీవెన క్రింద 15 వేల రూపాయలు అందాయని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

పార్వతీపురం మండలం క్రిష్ణ పల్లి గ్రామానికి చెందిన ఎన్.నారాయణ మాట్లాడుతూ పెన్షన్ మంజూరు కావడం సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ డబ్బులతో హాయిగా బ్రతుకుతామని అన్నారు. నేను మా ఆవిద కూలీ నాలి చేసుకొంటూ బ్రతికే మాకు పింఛను కానుక గొప్ప ఊరటను ఇచ్చిందని తెలిపారు. మా ఆవిడకు సున్నా వడ్డీ క్రింద 2.800 రూపాయలు అందాయని మొత్తం మాఇంటికి జగనన్న ప్రభుత్వం వచ్చాక 78,250 రూపాయలు అందాయని తద్వారా మా కుటుంబం ఎంతో సంతోషంగా ఉందని తన మనోభావాన్ని వ్యక్తం చేశారు.

ఏపీలో ప్రజాస్వామ్యం కూని అవుతోంది: రామకృష్ణ

అమరావతి: ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో కందుకూరు గుంటూరుల్లో జరిగిన సభల్లో తొక్కిసలాట జరిగి 11 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం అధికార వైసీపీ ప్రతిపక్ష టీడీపీ మధ్య తీవ్ర మాటల యుద్ధానికి దారితీసింది.ఈ నేపథ్యంలో రోడ్డపై సభలు ర్యాలీలు నిషేధిస్తూ జగన్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు కాకరేపుతున్నాయి. ఈ ఉత్తర్వులపై ప్రతిపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. తమ సభలకు వస్తున్నవారికి పెద్ద ఎత్తున వస్తున్న జనాలను చూసి తట్టుకోలేకే ప్రజల ప్రాణాల పేరుతో ఈ ఉత్తర్వులు తెచ్చిందని మండిపడుతున్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష నేత చంద్రబాబు రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మరోవైపు అధికార కుమారుడు నారా లోకేష్ జనవరి 27 నుంచి 4 వేల కిలోమీటర్ల పాదయాత్రకు సిద్ధమవుతున్నారు.అదేవిధంగా సంక్రాంతి తర్వాత జనసేనాని పవన్ కల్యాణ్ రాష్ట్రంలో బస్సు యాత్ర చేయనున్నారు. ఇప్పటికే లోకేష్ పాదయాత్రను అడ్డుకుంటామని వైసీపీ మంత్రులు ప్రకటించారు. అలాగే పవన్ కల్యాణ్ వాహనానికి అనుమతులు లేవని.. పవన్ యాత్రను అనుమతించబోమని ఇప్పటికే గుడివాడ అమర్నాథ్ పేర్కొ నగా వంటి మంత్రులు చెప్పారు.వైసీపీ నేతల ముందస్తు ప్రకటనలను బట్టి చూస్తే ఉద్దేశపూర్వకంగానే రోడ్డపై సభలు ర్యాలీలను ప్రభుత్వం నిషేధించిందని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ప్రతిపక్ష నేతల సభలకు ర్యాలీలకు వెల్తువలా ప్రజలు హాజరవుతుండటంతోనే తట్టుకోలేక సభలు ర్యాలీలను నిషేధిస్తూ ఉత్తర్వులు తెచ్చారని దుయ్యబడుతున్నారు. జగన్ ప్రభుత్వంపై నిర్ణయంపై ప్రతిపక్షాలు కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడంపై సీపీఐ నేత రామకృష్ణ మండిపడ్డారు. జగన్ పాలనలో ఏపీలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ధ్వజమెత్తారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణాలు చేయడం మానుకుంటూరా అని నిలదీశారు. కందుకూరు గుంటూరు ప్రమాద ఘటనలను సాకుగా చూపించి జగన్ తీసుకుంది నిరంకుశ నిర్ణయం అంటూ రామకృష్ణ నిప్పులు చెరిగారు.ప్రజల కోసం చేస్తున్న ఉద్యమాలను ప్రభుంచే గొంతుకలను ప్రతిపక్షాలను అణచివేసే కుట్రలో భాగంగానే జగన్ ప్రభుత్వం ఈ ఉత్తర్వులు తెచ్చిందని సీపీఐ రామకృష్ణ దుయ్యబట్టారు. ప్రత్యేక పరిస్థితుల్లో సభలు పెట్టుకునేందుకు అనుమతిస్తామని చెబుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మాత్రమే ప్రత్యేక పరిస్థితులు వర్తిస్తాయా అంటూ ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రోడ్డకు దూరంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా ప్రజలకు ఎంపిక చేసుకోవాలని ఎంపిక చేసుకున్న ప్రదేశాలలో మాత్రమే సభలు నిర్వహించుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొన్న సంగతి తెలిసిందే. సభ నిర్వహణకు కూడా షరతులతో కూడిన అనుమతి ఇవ్వాలని షరతులు ఉల్లంఘిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలలో పేర్కొన్నారు. దీంతో ఏపీలో ప్రతిపక్ష పార్టీల నుండి ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

బాలికల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం : కృష్ణ ప్రకాష్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): బాలికలు ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే సమాజంకూడా ఆరోగ్యంగా ఉంటుందని రోటరీ గోల్డెన్‌జూబ్లీ క్లబ్ అధ్యక్షులు జి.వి.కృష్ణ ప్రకాష్ అన్నారు. స్థానిక బాలాజి చెరువుదగ్గర ఉన్న పి.ఆర్.బాలికోన్నత పాఠశాలలో రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దంత మరియు నేత్ర వైద్యశిభిరాన్ని మంగళవారం ఉదయం అధ్యక్షులు కృష్ణ ప్రకాష్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ఈ పాఠశాలను దత్తత తీసుకుని హ్యాపీస్కూల్స్ ప్రాజెక్టులో అభివృద్ధి చేయడం జరిగిందని చెప్పారు. విద్య, వైద్య విభాగాలలో బాలికలకు అవసరమైన సహకారాన్ని అందిస్తున్నామని అన్నారు.

నయన కంటి ఆసుపత్రి అధినే డా.రాపుల శ్రీరామ్ భవాని డెంటల్ హాస్పటల్ అధినేత డా. సతీష్ స్వీయ పర్యవేక్షణలో 350మంది బాలికలకు కన్ను మరియు దంత పరీక్షలు నిర్వహించడమేకాక లోపాలు ఉన్నయెడల వాటికి అవసరమైన వైద్యసేవలను ఉచితంగా అందించేందుకు ఇరువురు వైద్యులు అంగీకరించారు.

హ్యాపీస్కూల్ ప్రాజెక్టు చైర్మన్ చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఈప్రాజెక్టును క్లబ్ అధ్యక్షులుగా ముత్తానవీన్ ఉన్న సమయంలో ప్రారంభించామని ఆనాటినుండి క్రమం తప్పకుండా పాఠశాల అభివృద్ధితోపాటు పిల్లలకు అవసరమైన ఆరోగ్య పరిరక్షణా కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని చెప్పారు.

బాలికలందరకు బిస్కెట్స్ పంపిణీ చేసారు. కార్యక్రమంలో కార్యదర్శి పద్మాది ఆదిత్య, డా. ముత్తా నవీన్, మైలవరపు సత్యనారాయణ (ఎమ్.ఎస్.ఆర్) బుచ్చిరెడ్డి, ధనసాగర్ ప్రసాద్, భూపేంద్ర, సత్యపాల్, నేతి నాగేశ్వరరావు, హరిదత్త కుమార్, టేకుమూడి సూర్యనారాయణతోపాటు పాఠశాల ప్రదానోపాధ్యాయులు కె.వి.వి. సత్యన్నారాయణ, వరకు రామ్‌లు పాల్గొన్నారు.

ఎంపీలు, ఎమ్మెల్యేలపై ప్రత్యేక ఆంక్షలు

సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: వాక్ స్వాతంత్ర్యం హక్కు భారత రాజ్యాంగం ప్రకారం అందరికీ సమానమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, శాసన సభ సభ్యులకు కూడా సామాన్య ప్రజానీకంతో సమానంగా ఈ హక్కు ఉంటుందని తీర్పు చెప్పింది. ప్రజా ప్రతినిధులు వాక్ స్వాతంత్ర్యం హక్కుపై అదనపు ఆంక్షలను విధించడం సాధ్యం కాదని వివరించింది.2016 జూలైలో తన భార్య, కుమార్తె సామూహిక అత్యాచారానికి గురయ్యారని, ఈ కేసుపై విచారణను ఢిల్లీకి బదిలీ చేయాలని ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి పిటిషన్‌ను దాఖలు చేశారు. సామూహిక అత్యాచార బాధితులపై ఉత్తర ప్రదేశ్‌కు చెందిన నేత అజం ఖాన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని పిటిషనర్ కోరారు. దీనిపై జస్టిస్ అబ్దుల్ నజీర్, జస్టిస్ ఏఎస్ బోపన్న, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వీ రామసుబ్రహ్మణ్యం, జస్టిస్ బీవీ నాగరత్న రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది.న్యాయవాది కలీశ్వరం రాజ్ పిటిషనర్ల తరఫున వాదనలు వినిపిస్తూ, గతంలో వచ్చిన తీర్పులు కేవలం విద్వేష ప్రసంగాలపై మాత్రమే వచ్చాయని, చట్టసభల సభ్యుల కోసం ప్రవర్తన నియమావళి ఉండవలసిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగంలోని అధికరణ 19(1)(ఏ) ప్రకారం వాక్ స్వాతంత్ర్యం ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం

మంగళవారం తన తీర్పులో పేర్కొంది. ఈ హక్కు ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులకు కూడా సమానంగా ఉంటుందని తెలిపింది. ప్రజా ప్రతినిధుల వాక్ స్వాతంత్ర్యంపై ఆంక్షలు రాజ్యాంగంలోని అధికరణ 19(2) ప్రకారం నిర్దేశించిన దానికి అతీతంగా ఉండకూడదని వివరించింది. ఈ ఆంక్షలు సమగ్రమైనవని, అందరికీ సమానంగా వర్తిస్తాయని తెలిపింది. ప్రభుత్వానికి లేదా ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించి ఓ మంత్రి చేసే ప్రకటనలు, వ్యాఖ్యలను ఆ ప్రభుత్వానికి ప్రత్యామ్యాయంగా చేసినట్లు ఆపాదించలేమని పేర్కొంది.ప్రభుత్వ పదవులను నిర్వహించేవారు సొంతంగా తమపై ఆంక్షలు విధించుకోవాలని రాజ్యాంగ ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది లిఖితపూర్వకంగా నేనటువంటి నిబంధన అని పేర్కొంది. చులకనతో కూడిన వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్తవహించాలని తెలిపింది. ఇది రాజకీయ, సామాజిక జీవనంలో ఉండాలని పేర్కొంది.జస్టిస్ బీవీ నాగరత్న ఇచ్చిన తీర్పులో, భావ ప్రకటన స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యం ప్రజలకు చాలా అవసరమని, ప్రజలకు పరిపాలన గురించి సమాచారం బాగా తెలియాలని, పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని, దీని కోసం ఈ హక్కులు అవసరమని తెలిపారు. అయితే ఇది విద్వేష ప్రసంగంగా మారకూడదన్నారు.ప్రజా జీవితంలో ఉన్నవారికి స్వయంగా విధించుకునే ప్రవర్తన నియమావళి ఉండాలని చెప్పారు. ఓ మంత్రి అభిప్రాయాలు ప్రభుత్వ వైఖరిని, అభిప్రాయాలను ప్రతిబింబిస్తే, ప్రభుత్వంపై సమష్టి, ప్రత్యామ్నాయ బాధ్యతను మోపవచ్చునన్నారు. వాక్ స్వాతంత్ర్యం హక్కుపై అదనపు ఆంక్షలను తీసుకురావలసిన బాధ్యత పార్లమెంటుదేనని చెప్పారు. రాజకీయ పార్టీలు తమ సభ్యులు ప్రసంగించడానికి తగిన నియమావళిని రూపొందించడంపై ఆయా పార్టీలే పరిశీలించాలన్నారు.జస్టిస్ వీ రామసుబ్రహ్మణ్యం ఇచ్చిన తీర్పులో, వాక్ స్వాతంత్ర్యం, జీవించే హక్కు, స్వేచ్ఛ హక్కులకు సంబంధించిన ప్రాథమిక హక్కుల పరిరక్షణ ప్రైవేటు వ్యక్తులకు, ప్రభుత్వేతర శక్తులకు కూడా వర్తిస్తుందని చెప్పారు. ప్రజల ప్రాథమిక హక్కులను ప్రైవేటు వ్యక్తులు ఉల్లంఘించినప్పటికీ, రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. వాక్ స్వాతంత్ర్యంపై రాజ్యాంగంలో పేర్కొన్న ఆంక్షలు మినహా, అదనంగా ఇతర ఆంక్షలను విధించలేమన్నారు.

ఈ నెల 8 న గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్ష



విజయనగరం: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్షను ఈ నెల 8 న నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి తెలిపారు. ఈ పరీక్షను విజయనగరం పట్టణం లో 13 కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 8న ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహించే ఈ పరీక్షకు 5530 మంది అభ్యర్థులను కేటాయించినట్లు తెలిపారు. సక్రమ నిర్వహణ కోసం ప్రతి కేంద్రానికి సీనియర్ అధికారులను లైజన్ అధికారులుగా నియమించామని, వీరంతా ఆయా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్ష నిర్వహణకు అవసరమగు వసతులు, సౌకర్యాలు సక్రమంగా ఉన్నదీ లేనదీ నివేదికనివ్వాలన్నారు.

ప్రతి రూమ్ లో సరైన గాలి వెలుతురు ఉండేలా చూడాలన్నారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి, కేంద్రం వద్ద 144 సెక్షన్ కు అవసరమగు సిబ్బందిని ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ ను, రూట్ వారీగా అవసరమైన బస్ లను ఏర్పాటు చేయాలని ఆర్.టి.సి వారికి ఆదేశించారు. సెంటర్ లో డైరెక్ట్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు ఆదేశించారు. నిరంతర విద్యుత్తు, అత్యవసర వైద్యాన్ని అందించే మెడికల్ కాంప్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 6 న ఏపీఎస్ఎస్పీ ప్రతినిధుల సమక్షంలో మరో సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో అభ్యర్థులకు అవసరమగు సూచనలను వెల్లడిస్తారని అన్నారు.

ఈ సమావేశంలో డి.ఆర్.ఓ గణపతి రావు, లైజన్ అధికారులు, కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్ద నోట్లు రద్దయిన.. ఇప్పటికీ క్యాషే కింగ్..!

న్యూఢిల్లీ: ఆరేళ్ల క్రితం బీజేపీ సర్కార్ పెద్ద నోట్లను రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అప్పటి వరకు చెలామణిలో ఉన్న కరెన్సీలో నగదు వాటానే అధికంగా ఉండేది. ఇందులో 86శాతం వెయ్యి.. ఐదొందల నోట్లేదే ఎక్కువ వాటా. అయితే ప్రధాని మోదీ తీసుకున్న ఒకే ఒక్క నిర్ణయంతో పెద్ద నోట్లన్నీ రద్దయిన సంగతి తెల్సిందే..!అయితే పెద్ద నోట్ల రద్దు నాటితో పోలిస్తే ప్రస్తుతం జనం దగ్గర ఉన్న నగదు ఎక్కువని గణాంకాలు చెబుతుండటం విశేషం. పెద్ద నోట్ల రద్దుకు ముందు చెలామణిలో ఉన్న కరెన్సీ విలువ 17.74 లక్షల కోట్ల రూపాయలు కాగా పెద్ద నోట్ల రద్దుతో వీటి విలువ ఏకంగా తొమ్మిది లక్షల కోట్లకు పడిపోయింది.కాగా 2022 డిసెంబర్ 23 నాటికి దేశంలో చెలామణిలో ఉన్న కరెన్సీ విలువ 32.42కోట్ల లక్షలకు చేరిందని ఆర్బీఐ గణంకాలు చెబుతుండం గమనార్హం. అప్పట్లో రద్దయిన నోట్లను మార్చుకోవడానికి కేంద్రం 52 రోజుల గడువు ఇవ్వగా ఆలోపే రూ.15.3 లక్షల కోట్లు పెద్ద నోట్లు బ్యాంకుల్లో జమయ్యాయి. సుమారు 99.3 శాతం పెద్ద నోట్ల వెనక్కి వచ్చాయని ఆర్బీఐ ప్రకటించింది.ఈ నేపథ్యంలో పెద్ద నోట్ల రద్దుతో ప్రభుత్వం ఏం సాధించిందనే ప్రశ్నలు తలెత్తాయి. పెద్దనోట్ల రద్దు తర్వాత ఆర్బీఐ కొత్త 2వేల నోట్లను ప్రవేశపెట్టింది. అలాగే 500 రూపాయల నోట్లను పరికొత్తగా తీసుకొచ్చింది. వెయ్యి నోటు మాత్రం మళ్లీ ప్రవేశపెట్టలేదు.ఈ క్రమంలోనే భారత్ లో డిజిటల్ పేమెంట్స్ వైపు ప్రజలు మొగ్గుచూపారు.ప్రస్తుతం ప్రపంచంలోనే ఇండియా డిజిటల్ పేమెంట్స్ లో అగ్రస్థానంలో ఉంది. మరోవైపు నగదు చెలామణిలోనూ అంతకంతకు పెరుగుతుందని గణంకాలు చెబుతున్నాయి.2015-16 ఏడాదిలో నగదు చెల్లింపుల వాట 88 శాతం కాగా అది 2021-22 నాటికి 20 శాతం మేర తగ్గింది. 2026-27 నాటికి 11 శాతానికి పరిమితం కానుందని ఆర్బీఐ అంచనా వేస్తోంది. అలాగే 2015-16లో 11.26 శాతం ఉండగా 2021-22 నాటికి 80 శాతానికి పెరిగింది. 2026-27 కల్లా ఈ వాటా 88 శాతానికి చేరుకునే అవకాశం ఉందని ఆర్బీఐ అంచనా వేసింది.

ఒడిశాలో మరో రష్యన్ మృతి

ఇటీవల రాయగడలోని ఓ హోటల్‌లో ఇద్దరు రష్యన్‌ల మరణాల మిస్టరీ తర్వాత, మంగళవారం ఒడిశాలో మరో రష్యన్ జాతీయుడు శవమై కనిపించాడు. జగత్‌సింగ్‌పూర్ జిల్లాలోని పారాదీప్ ఓడరేవులో ఉన్న ఓడలో రష్యా జాతీయుడు శవమై కనిపించాడు. అతన్ని చీఫ్ ఇంజనీర్ మిల్యకోవ్ సెర్గీగా గుర్తించారు. బంగ్లాదేశ్‌లోని చిట్టాగాంగ్ నుంచి పారాదీప్ మీదుగా ముంబయి వెళ్తోన్న నౌకలో అతడు చీఫ్ ఇంజనీర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో అతడి మృతదేహాన్ని గుర్తించారు.

23 మంది నౌకలో భారతీయ, రష్యన్ జాతీయులతో సహా 23 మంది సిబ్బంది ఉన్నారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉండగా, పారాదీప్ పోర్ట్ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.అంతకుముందు, రష్యా శాసనసభ్యుడు, వ్యాపారవేత్త పావెల్ ఆంటోవ్ డిసెంబర్ 24 న ఒడిశాలోని రాయగడలోని ఒక హోటల్‌లో శవమై కనిపించారు. అతని మృతదేహం నిర్మాణం జరుగుతున్న మొదటి అంతస్తు పైకప్పుపై పడి ఉంది.

అపస్మారక స్థితి అతను తన స్నేహితుడు వ్లాదిమిర్ బిరెనోవ్, మరో ఇద్దరు రష్యన్ జాతీయులతో కలిసి హోటల్ బస చేశాడు. హోటల్ గదిలోని మూడవ అంతస్తు నుంచి అతను ప్రమాదవశాత్తు పడిపోయాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతని ఆస్పత్రికి తరలించగా రెండు రోజుల తర్వాత మరణించారు. ఉక్రెయిన్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ యుద్ధంపై తీవ్ర విమర్శలు చేసిన పావెల్ ఆంటోవ్ మరణంపై పలు ఆరోపణలు వచ్చాయి.

రష్యా రాయబార కార్యాలయం ఒడిశా పోలీసులు తమ ఇద్దరు పౌరుల హోటల్ మరణాలలో ఇంకా ఎలాంటి క్రిమినల్ లింక్‌ను కనుగొనలేదని రష్యా రాయబార కార్యాలయం తెలిపింది. భారత్ లో రష్యన్ల మృతి స్థానికంగా సంచలనం సృష్టిస్తుంది.

ఏ.ఆర్.టి.కేంద్రంలో వైద్యాధికారి పోస్టు భర్తీకి 6న ఇంటర్వ్యూ

విజయనగరం: జిల్లా ఆసుపత్రి, పార్వతీపురము నందు వైద్యాధికారి ఉద్యోగమునకు, రోస్టరు పాయింట్ ఎస్.సి (ఆడ)/ఎస్.సి(మగ) లేనియడల ఎస్.టి (ఆడ)/ఎస్.టి (మగ) అభ్యర్థులను ఎంపిక నిమిత్తము కలెక్టర్, చైర్మన్, డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ, విజయనగరం, జిల్లా ఆసుపత్రి పార్వతీపురము నందు వైద్యాధికారి ఎస్.సి (ఆడ)/ఎస్.సి(మగ) లేనియడల ఎస్.టి (ఆడ)/ఎస్.టి (మగ) అభ్యర్థులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీ చేయుటకు ఆదేశించడమైనది. ఎ.ఆర్.టి కేంద్రము, జిల్లా ఆసుపత్రి, పార్వతీపురము నందుగల వైద్యాధికారి పోస్టునకు గాను ఎం.బి.బి.ఎస్., పాసై ఎ.పి. మెడికల్ కౌన్సిల్ నందు రిజిస్టరు అయినటువంటి అర్హులైన ఎస్.సి (ఆడ)/ఎస్.సి(మగ) లేనియడల ఎస్.టి (ఆడ)/ఎస్.టి (మగ) అభ్యర్థులు తగు ప్రమాణములతో వాక్-ఇన్-ఇంటర్వ్యూనకు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారికార్యాలయము, 1వ అంతస్తు, విజయనగరం జిల్లా వారిని తేది:06.01.2023న శుక్రవారము ఉదయము 10.30 గంటల నుండి సాయంత్రము 4.00 గంటలలోపు హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

ఈ వివరములు విజయనగరం జిల్లా వెబ్ సైట్ https://vizianagaram.ap.gov.in/ నందు పొందుపర్చవలసినదిగా కోరుచున్నాము.

1. తేది: 06.01.2023న ఉదయము 10.30 నుండి మధ్యాహ్నాన 01.00 గంట వరకు దరఖాస్తుల స్వీకరణ
2. మధ్యాహ్నాన 01.00 నుండి సాయంత్రం 04.00 గంటల వరకు దరఖాస్తుల పరిశీలన,
3. సాయంత్రము 04.00 గంటల నుండి 05.00 గంటల వరకు ఉత్తర్వుల జారీ

రైతులకు సకాలంలో డబ్బులు యిప్పించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఖరీఫ్ పరిధాన్యం సేకరణ త్వరగా పూర్తిచేసి, రైతులకు సకాలంలో డబ్బులు యిప్పించే భాద్యత అధికారులదేనని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ వెరీహన్ రెడ్డి ధాన్యం సేకరణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, రైతుభరోసా కేంద్రాల స్థాయిలో డేటా సేకరిస్తున్నారని, కావున ధాన్యం సేకరణ ప్రక్రియలో నిర్లక్యం వహించకూడదని తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణ నుమారు 60శాతం పూర్తి చేయడం జరిగిందని, లక్ష్యాతాంబదిఒక్కవేల మెట్రిక్ టన్నులు లక్ష్యం కాగా లక్షాపద్నాలుగువేల మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగిందన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతంచేసి లక్ష్యాన్ని పూర్తిచేయాలన్నారు. రైతులకు సకాలంలో డబ్బులు చెల్లింపులు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆ భాద్యత అధికారులదేనని తెలిపారు. మిల్లర్ల దగ్గర ఎక్నాలజ్మెంటు వెంటనే జనరేట్ చేయాలని, ఆలస్యమైతే రైతులకు డబ్బులు జమచేయడం కూడా ఆలస్యమవుతుందని, దానివలన రైతులు యిబ్బందులు పడతారని, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. ధాన్యం సేకరించకుండానే ట్రక్ షీట్స్ జనరేట్ చేస్తున్నారని అటువంటి సిబ్బందిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్పోర్టుకు వాహనాలు కావలసిన అధికారులు ప్రతిరోజు వివరాలు తెలియజేస్తే, వాహనాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవిన్యూ, వ్యవసాయి, పౌర సరఫరాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రబీ పంటకు సంబంధించి విత్తనాలు పంపిణీ పూర్తిచేయాలన్నారు. వరి పంట సాగు తగ్గించాలని, ప్రత్నాయ పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. రబీ పంట ఇ-క్రాప్ బుకింగు పూర్తిచేయాలని, పి.ఎం .కిసాన్ పథకానికి ఇ-కెవైసీ చేయించాలని తెలిపారు. రైతులకు కావలసిన ఎరువులు, పురుగుమందులు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఉద్యానవన

రైతులకు కావలసిన కూరగాయల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సిద్ధం చేసుకోవాలని, రైతు భరోసా కేంద్రాలలో ఎల్లవేలలా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జీడిమామిడి పంటకు నష్టం జరిగితే ఇన్యూరెన్స్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇన్యూరెన్స్ చేయుటకు కావలసిన డేటా నమోదులో జాగ్రత్త వహించాలని, దిగుబడి అంచనాకు, దిగుబడికి గల వ్యత్యాసం తక్కువగా ఉంటే ఇన్యూరెన్స్ వచ్చే అవకాశం తక్కువని, ఇన్యూరెన్స్ కంపెనీలు సేకరించే డేటా రైతులకు ఇన్యూరెన్స్ వర్తించే విధంగా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎస్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధికారి వేమూరి తిరుపతయ్య, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు సంక్షేమ సంఘం ఏపీ కన్వీనర్‌గా "ఉదయకుమార్" నియామకం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జర్నలిస్టు సంక్షేమ సంఘం (జే .ఎస్.ఎస్) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్ట్, చాన్వికా జ్యోతి చీఫ్ ఎడిటర్ వడ్డాది ఉదయకుమార్‌ను నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉదయ కుమార్ మాట్లాడుతూ తనపై ఉంచిన ఈ బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని, ఆంధ్రప్రదేశ్, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ పదవిలో నియమించిన జాతీయ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, బాలేసం, సీనియర్ జర్నలిస్ట్ జి మధు బాబులకు ఉదయకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం

దేశవ్యాప్తంగా ప్రకంపనలను సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఆరోపణలను ఎదుర్కొంటోన్న అయిదు మందికి ట్రయల్ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఇదివరకు ఈ కేసును విచారణ కొనసాగిస్తోన్న కేంద్రీయ దర్యాప్తు సంస్థ.. సీబీఐ వారిపై ఛార్జిషీట్‌ను ఫైల్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఛార్జిషీట్‌లో మొత్తం ఏడుమంది పేర్లను నమోదు చేసింది.

బోయిన్‌పల్లి అభిషేక్ రావు, విజయ్ నాయర్ సహా మరో అయిదుమంది పేర్లు ఇందులో ఉన్నాయి. ఆ అయిదుమందిలో అరుణ్ ఆర్ పిళ్లై, ముత్తా గౌతమ్, వ్యాపారవేత్త సమీర్ మహేంద్రు, ఢిల్లీ ఎక్సైజ్ శాఖ అధికారులు కుల్‌దీప్ సింగ్, నరేందర్ సింగ్ ఉన్నారు. ఈ ఏడుమందిపైనా అప్పట్లో సీబీఐ అధికారులు కేసు ఫైల్ చేశారు.

ఈ కేసులో ఇవ్వాళ తాజాగా ఢిల్లీ ట్రయల్ కోర్టు అయిదుమందికి మధ్యంతర బెయిల్ ను మంజూరు చేసింది. అరుణ్ ఆర్ పిళ్లై, ముత్తా గౌతమ్, వ్యాపారవేత్త సమీర్ మహేంద్రు, ఢిల్లీ ఎక్సైజ్ శాఖ అధికారులు కుల్‌దీప్ సింగ్, నరేందర్ సింగ్‌లకు ట్రయల్ కోర్టు బెయిల్ ఇచ్చింది. ఈ మధ్యంతర బెయిల్ పేపర్లు అందిన తరువాత వారంతా విడుదల కానున్నారు. కాగా బోయిన్ పల్లి అభిషేక్ రావు, విజయ్ నాయర్ విచారణను ఎదుర్కొంటోన్నారు.

కోట్ల రూపాయల మేర చేతులు మారినట్లు సమాచారం అందిన నేపథ్యంలో- ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా జోక్యం చేసుకున్నారు. ఆర్థిక నేరాలను నివారించడానికి ఏర్పాటైన ఈ దర్యాప్తు సంస్థ- తాజాగా బోయిన్‌పల్లి అభిషేక్ రావు, విజయ్ నాయర్‌ను అప్పట్లో అరెస్ట్ చేసింది. ఢిల్లీ మద్యం పాలసీ విధానం రూపకల్పనలో- హైదరాబాద్‌కు చెందిన బోయిన్‌పల్లి అభిషేక్ దక్షిణాదికి చెందిన లిక్కర్ బరూన్‌తో లాబీయింగ్ నిర్వహించారనే ఆరోపణలను ఎదుర్కొంటోన్నారు.

ఈ విషయాన్ని సీబీఐ తన ఛార్జిషీట్‌లో పొందుపరిచింది. సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ ఎం కే నాగ్‌పాల్ సమక్షంలో ఛార్జిషీట్‌ను రూపొందించింది. విజయ్

నాయర్.. మాజీ ఈవెంట్ మేనేజర్. గతంలో ఆయన ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీకి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పని చేశారు. అనంతరం ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీతో అసోసియేట్ అయ్యారు. ఆ పార్టీ కమ్యూనికేషన్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు.

ఇదివరకు ఇదే కేసులో ప్రముఖ లిక్కర్ కంపెనీ ఇండోస్పిరిట్ ప్రమోటర్ సమీర్ మహేంద్రు, జనరల్ మేనేజర్ పెర్నోడ్ రికర్డ్, బినోయ్ బాబు, అరబిందో ఫార్మా హోల్ టైమ్ డైరెక్టర్, ప్రమోటర్ పీ శరత్ చంద్రారెడ్డి అరెస్ట్ అయ్యారు. వారిలో తాజాగా సమీర్ మహేంద్రుకు బెయిల్ లభించింది. ఇదే కేసులో సీబీఐ అధికారులు- భారత్ రాష్ట్ర సమితి శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఆమె స్టేట్ మెంట్ ను వారు నమోదు చేశారు.

జనవరి 26 నుంచి ప్లెక్సీలు, బ్యానర్లపై నిషేధం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగం పై సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఏపీలో ప్లాస్టిక్ నిషేధం దిశగా ముందుకు వెళుతున్న ఏపీ ప్రభుత్వం ప్లాస్టిక్ బ్యానర్లపై విధించిన నిషేధం జనవరి 26 2023 నుండి అమల్లోకి రానుంది. ప్రభుత్వం తీసుకువచ్చిన ఫ్లెక్సీలు, బ్యానర్ల నిషేధం ఈనెల 26వ తేదీ నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో, నిబంధనల అమలును తనిఖీ చేయడం కోసం ఏపీ ప్రభుత్వం ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ విభాగాలను ఏర్పాటు చేసింది.

ఇక ఫ్లెక్సీల ప్రింటింగ్, మరియు ఫ్లెక్సీల వినియోగం పై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎన్ఫోర్స్మెంట్ విభాగం నగరాలు, పట్టణాలు, పంచాయతీలలో బృందాలుగా ఏర్పడి తనిఖీలను నిర్వహించనున్నారు. ఇక అంతే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిసెంబర్ 31వ తేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం పైన కూడా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిషేధం అమల్లోకి వచ్చింది. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ సంచులు తయారీ, వినియోగంపై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధం అమలులోకి వచ్చింది.

120 మైక్రాన్లు లేదా అపై మందం కలిగిన ప్లాస్టిక్ సంచులను మాత్రమే వాడాలని, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచులు, క్యారీ బ్యాగులు తయారు చేసినా, దిగుమతి చేసుకున్నా, విక్రయించినా, వాడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే అధికారులు పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహిస్తున్నారు. అంతేకాదు ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ ను ఉపయోగించడం వల్ల పర్యావరణానికి ఎంత హాని కలుగుతుందో కూడా ప్రజలకు అవగాహన కలిగించే ప్రయత్నం చేస్తామని చెబుతున్నారు.

ఇప్పటి వరకు 75 మైక్రాన్ల మందం కలిగిన క్యారీ బ్యాగ్ లను వినియోగించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో 120 మైక్రాన్ల బరువు కలిగిన ప్లాస్టిక్ సంచులను మాత్రమే వినియోగించాలని ఆదేశాలు జారీ చేశారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ బరువు ఉన్న ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయనున్నారు.

క్రీడాకారులూ మౌలిక వసతులు సద్వినియోగం చేసుకోండి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లా స్థాయిలో అందుబాటులో ఉన్న క్రీడా మౌలిక వసతులను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని షూటింగ్ క్రీడాకారులకు కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా సూచించారు. త్రివేంద్రంలో జరిగిన జాతీయ షూటింగ్ ఛాంపియన్ షిప్ లో ప్రతిభ కనబరిచి జాతీయ జట్టు ట్రయల్స్ కు ఎంపికైన డి.అక్షయ, 66వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్ (రాష్ట్ర స్థాయి) రైఫిల్ షూటింగ్ విభాగంలో బంగారు పతకం సాధించిన ఎ.త్రితేజ్, అదేవిధంగా అండర్-17 పిస్టల్ విభాగంలో బంగారు పతకం సాధించిన జి.హాసిని ప్రసన్న తదితరులు సోమవారం స్పందన హాల్ లో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్.. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి

విజయనగరం: జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పక్కాగా చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకొనే, బొండపల్లి మండలం గొట్లాం బ్లాక్ స్పాట్‌ను, తీసుకున్న భద్రతా చర్యలను కలెక్టర్ సూర్యకుమారి మంగళవారం ఉదయం పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన రంబెల్ స్ట్రిప్స్, వాహనాల వేగ నియంత్రణకు సరిపోవని అభిప్రాయపడ్డారు. వాటితో బాటుగా, అదే ప్రాంతంలో స్పీడ్‌గన్ ఏర్పాటు చేసి, వేగంగా వెళ్తున్న వాహనాలకు జరిమానా విధించాలని ఆదేశించారు. అలాగే తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలవద్ద హెచ్చరికగా, ప్రమాదానికి గురైన వాహనాన్ని ప్రదర్శనకు ఉంచాలని సూచించారు. జాతీయ రహదారులు, ప్రధాన రహదారుల ప్రక్కన ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు, హోర్డింగులు, రోడ్డు మార్జిన్‌లోకి రాకుండా చూడాలని చెప్పారు.

డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ డాక్టర్ వి.సుందర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలను కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో గొట్లాం, బొండపల్లి, కింతలపాలెం, పుల్‌బాగ్, సారిపల్లి, గుర్ల, అచ్యుతాపురం, గరివిడి వద్ద ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు, వివిధ శాఖల సంయుక్త తనిఖీల్లో, పది బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి చోట స్పీడ్ బ్రేకర్లు, రంబెల్ స్ట్రిప్స్, లాడ్యా, ట్రాఫిక్ సేఫ్టీ కోన్స్ తదితర పరికరాలను ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలు, ఇతర రద్దీ ప్రాంతాల వద్ద వేగనియంత్రణకు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించినట్లు డిటిసి వివరించారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇఇ జివి రమణ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్స్ ఎవి రమణ, రవిశంకర ప్రసాద్, ఐఆర్ఎడి జిల్లా మేనేజర్ ఎం.శ్రీధర్, జాతీయ రహదారుల డిజి కెవిఎల్ నర్సింహరావు, ఏఈ సురేష్, బొండపల్లి తాశిల్దార్ మిత్రా, ఎంపిడిఓ వేదవతి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర గ్రామాభివృద్ధియే ప్రధాన ఏజెండా

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మండలం, పెదబొండపల్లి మేజర్ పంచాయతీలో మంగళవారం నాడు గ్రామ సచివాలయం ఆవరణంలో సర్పంచ్ సవరపు తవుడమ్మ అధ్యక్షతన ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు, ప్రజలు నిర్వహించిన గ్రామ సభలో ముఖ్య అతిథులుగా పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని గ్రామ అభివృద్ధి ప్రణాళిక అంశాలపై వారికి పూర్తి స్థాయి అవగాహన కల్పించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాధ రావు, పిఎసిఎస్ చైర్మన్ జి దామోదర్, వైసీపీ సీనియర్ నాయకులు సవరపు రాజారావు, చందాన శివాజీకుమార్, యండ్రాపు శ్రీరామ్, వంగపండు కృష్ణ మూర్తి, బి సింహాచలం, స్కూల్ కమిటీ చైర్మన్ పప్పల శ్రీనివాసరావు, వి గురురాజు, జే చిన్నం నాయుడు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ గిరిజన గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 153వ రోజున, 51వ సచివాలయం పరిధిలో మంగళవారం నాడు పార్వతీపురం మండలం, దీకే పట్టం సచివాలయం ఆడారు పంచాయతీ పరిధిలో గల గుడారువలస గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో చేపట్టి అడారు, గెడగుమ్మిచలస గ్రామాలలో పర్యటించి గడప గడపకు వెళ్లి గిరిజన ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుని సమస్యలు ఏమైనా అంటే వాటిని అక్కడికక్కడే పరిష్కరించడంలో పాటు పెద్ద సమస్యలు అయితే అధికారులచే నమోదు చేయించి వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశించడంతో పాటు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది. అందరికీ మేలు చేస్తున్న గౌ సీఎం వైయస్ జగన్ ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని కోరుతూ మీరంతా వచ్చే 2024 ఎన్నికల్లో దీవించాలి అని పిలుపు ఇచ్చారు. గిరిజనులు అంతా గడప గడపనా ఎమ్మెల్యే ని అప్యాయంగా ఆహ్వానించి ఎమ్మెల్యే ని, సీఎం వైఎస్ జగన్ గారిని మనసారా దీవించి ఆశీర్వదించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాధ రావు, ఏఎంసి చైర్ పర్సన్ ఏం బాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు బడే రామారావు, బి రవి కుమార్, జక్కు ప్రవీణ్ కుమార్, జి శంకర్రావు, ఎస్ శ్రీరాములు, బి శ్రీరంజన్, వై వెంకటరమన, ఎస్ శ్రీరాములు నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు ఏం సత్యం నాయుడు, బలగ నాగేశ్వరరావు, బి కృష్ణమూర్తి, వి గురురాజు, ఏం విశ్వనాధం, బి రామకృష్ణ, వై ప్రతాప్, ఎస్ రాజారావు, సిహెచ్ శివాజి, కే సత్యన్నారాయణ, టి రవికుమార్, బి త్రినాథ, స్కూల్ కమిటీ చైర్మన్ పి శ్రీనివాసరావు, ఏ రామకృష్ణ, ఉదయాన సంకుంతలమ్మ, ఎక్స్ సర్పంచ్ మహాపాత్రు రాజులమ్మ, గణేష్, మజ్జి కృష్ణ, సుందరరావు, సన్యాసి నాయుడు, అచ్చయ్య, మండల అధికారులు ఎంపిడిఓ, ఎంఆర్ఓ, ఏఓ, ఏపిఓ, ఏపిఎం, వ్యవసాయ అధికారి, హాసింగ్ ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఇతర అధికారులు, స్టేట్ డైరెక్టర్లు, కార్య కర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రవాసాలకోసం బాబు అమాయకుల ప్రాణాలతో చెలగాటం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో పూర్తిగా తుడుచుపెట్టుకుపోయిన తెలుగుదేశం పార్టీను ఎదొకరకంగా ఉనికిలోకి తేవాలనీ అమాయకుల ప్రాణాలు బలి తీసుకున్న చంద్రబాబు మరింత పాపం మూటకట్టుకుంటున్నాడనీ రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి ధ్వజ మెత్తారు. గత పదిహేను రోజుల వ్యవధిలో కందుకూరు, గుంటూరు సభలలో తొక్కిసలాటలో అమాయకుల ప్రాణాలు బలితీసుకుంది కేవలం చంద్రబాబు చర్యల వలనేనని ఆమే ఆరోపించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు సినిమా షూటింగ్ వలే గోదావరి పుష్కర ప్రాంరంభాలు చేసి పదుల సంఖ్యలో అమాయక భక్తులు చనిపోవటానికి చంద్రబాబు కారణం అని నేడు తన సభలు ద్వారా ఇంకా ఎంతమంది ప్రాణాలు తీస్తాడని చంద్రబాబును ఉద్దేశించి దుయ్యబట్టారు. కేవలం ప్రచార ఆర్భాటం కోసం మితిమీరి వ్యవకరించటం వలన ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరుగుతున్నాయనీ పాపం చంద్రబాబుది అయితే శిక్ష ప్రజలకు పడుతుందని ఆమే ఆవేదన వ్యక్తం చేసారు. చనిపోయిన వారి కుటుంబాలు ఎలా తేరుకుంటాయనీ చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.

నేడు ఎన్నికల రోల్ అబ్జర్వర్ రాక

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఎన్నికల రోల్ అబ్జర్వర్ ఏ. బాబు జిల్లాలో బుధవారం పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళ వారం ఒక ప్రకటన జారీ చేశారు. రోల్ అబ్జర్వర్ బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు పార్వతీపురం చేరుకుంటారని, భోజన విరామం అనంతరం 2 గంటల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓటర్ నమోదు అధికారులు, సహాయ ఓటర్ నమోదు అధికారులతో సమావేశం నిర్వహిస్తారని ఆయన చెప్పారు.

శీతాకాలంలో పిల్లలకు.. అరటిపండు పెట్టవచ్చా..?

చలికాలంలో.. పిల్లల ఆహార అలవాట్లపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ఈ సీజన్‌లో చిన్నారుల ఇమ్యూనిటీ తగ్గి.. జలుబు, దగ్గు, ఇన్ఫెక్షన్స్ వంటి అనారోగ్యాలు వారిని చుట్టుముడతాయి. అటువంటి పరిస్థితిలో, వారి రోగనిరోధక శక్తి పెంచడానికి పేరెంట్స్ ప్రయత్నిస్తూ ఉంటారు. ఈ కాలంలో పిల్లలకు ఏ ఆహారం పెట్టాలి, ఏది పెట్టకూడదు అనే సందేహాలు తల్లదండ్రులకు ఉంటాయి. ముఖ్యంగా, ఈ కాలంలో చిన్నారులకు అరటిపండు పెట్టవచ్చా? లేదా? అనే డౌట్‌లో ఉంటారు. కొంతమంది ఈ కాలంలో పిల్లలకు అరటిపండు పెడితే.. జలుబు, దగ్గు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని అంటూ ఉంటారు. అసలు దీనిలో ఎంత నిజం ఉంది? చిన్నారులకు శీతాకాలంలో అరటిపండు పెట్టవచ్చే? లేదే? తెలుసుకోవాలి.

ఈ పోషకాలు ఉంటాయ్.. అన్ని కాలాలలోనూ చిన్నారులకు.. అరటిపండు పెట్టవచ్చని చెబుతున్నారు. అరటిపండులోని పోషకాలు వారికి మేలు చేస్తాయని చెబుతున్నారు. పొటాషియం, మెగ్నీషియం, విటమిన్-ఎ, బి, సి, విటమిన్ బి6 , ఐరన్, ఫైబర్, కార్బొహైడ్రేట్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి సహాయపడతాయి. పిల్లల డైట్‌లో అరటిపండు చేర్చడం వల్ల.. వల్ల వారి జ్ఞాపకశక్తి బలపడుతుంది. అరటిపండు వారిని యాక్టివ్‌గా ఉంచుతుంది. ఈ పండులో ఉండే.. విటమిన్ B6, మెగ్నీషియం కంటెంట్ రిలాక్స్ చేసి నిద్రకు ఉపకరిస్తాయి.అరటిపండ్లు త్వరితంగా శక్తినిస్తాయి.

ఇందులో శక్తినిచ్చే క్యాలరీలతోపాటు పోషకాలూ అత్యధికం. అరటిపండులో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. పిల్లల్లో మలబద్ధకం ఉండే.. నివారిస్తుంది. లండన్ లోని ఇంపీరియల్ కాలేజీకి చెందిన పరిశోధకులు రోజుకు 1 అరటిపండు తినే పిల్లలకు ఆస్తమా వచ్చే అవకాశం 34 శాతం తక్కువగా ఉందని కనుగొన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని చిన్న పిల్లలకు అరటిపండు కచ్చితంగా పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ.. వాతావరణం చల్లగా ఉంటే.. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి అరటి పండు పెట్టాలని సూచిస్తున్నారు.

అరటిపండు తినడం వల్ల శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అరటిపండులో జీర్ణక్రియకు సహాయపడే ఫైబర్ ఉంటుంది. అరటిపండు తినడం వల్ల పిల్లల ఎముకలు కూడా బలపడతాయి. శరీరంలోని రక్తహీనతను దూరం చేసే హెమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది.

ఎలా పెట్టాలి..? అరటిపండు పోషకాల స్టోర్ హౌస్ కాబట్టి.. ప్రతి సీజన్‌లో వారికి అరటిపండు పెట్టవచ్చు. కానీ చలి కాలంలో పిల్లలకు జలుబు, దగ్గు వంటి సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ఈ కాలంలో.. పిల్లలకు ఎప్పుడూ ఎండలో కూర్చునప్పుడు అరటిపండు తినిపించాలి. ఎండలో కూర్చొని అరటిపండు తింటే జలుబు, దగ్గు వస్తుందనే భయం ఉండదు.

ఎప్పుడు పెట్టకూడదు.. పిల్లలకు ప్రతి సీజన్‌లో అరటిపండు పెట్టవచ్చని.. అన్నారు. ఒకవేళ పిల్లలకు జలుబు, దగ్గు వంటి సమస్యలు ఉండే.. వారికి అరటి పండు ఇవ్వకూడదని అన్నారు. ఆ సమయంలో అరటిపండు పెడితే.. పిల్లలకు కఫం పెరిగే అవకాశం ఉంది.

ఈ విధంగా పెట్టండి.. పిల్లలకు ఆరు నెలలు దాటిన తర్వాత నుంచి అరటిపండు పెట్టవచ్చు. మిల్క్ షేక్ లు, ఫ్రూట్ సలాడ్ లు, క్రీమ్ డెజర్ట్ ల రూపంలో తీసుకోవచ్చు. పిల్లలు దీని ఇష్టపడి తింటారు. పళ్లు రాని పిల్లలకు పూర్తి చేసి పెట్టండి.

రాత్రిపూట పెట్టొద్దు.. పండ్లలో ఉండే పోషకాలు మన శరీరానికి అవసరం. అయితే,, పండ్లు తినడానికి ఒక నిర్దిష్ట సమయం ఉంటుంది. రాత్రిపూట పిల్లలకు అరటిపండు పెట్టకూడదు. దీనివల్ల వారికి జీర్ణ సమస్యలు, కఫ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

చిలగడదుంప మీ డైట్‌లో చేర్చుకుంటే.. ?

చిలగడదుంప.. ఈ తియ్యని దుంపను చాలా మంది ఇష్టపడతారు. చిలగడదుంప కాల్చుకొని తిన్నా, ఉడకబెట్టినా, దీనితో ఛాట్ చేసుకుని తిన్నా, కూర చేసుకున్నా.. గొప్ప రుచిగా ఉంటాయి. శీతాకాలం మార్కెట్‌లో ఎక్కువగా దొరుకుతూ ఉంటాయి. చిలగడదుంపు జీన్స్ అద్భుతంగా ఉండటమే కాదు.. దీన్నిలో పోషకాలూ పుష్కలంగా ఉంటాయి. దీనిలో విటమిన్ ఏ, %ది%-6, సీ, డీ, మెగ్నీషియం, అధిక ఫైబర్ ఉంటుంది. చిలగడదుంపను మన డైట్‌లో తరచుగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. చిలగడదుంప.. తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు.

ఇన్ఫ్లమేషన్ తగ్గిస్తుంది.. చిలగడ దుంపలో మన శరీరంలోని అంతర్గత అవయవాలకు ఆక్సిడేటివ్ ప్రమాదాన్ని తగ్గించే స్ట్రారామిన్ని ఉత్పత్తిచేసే ప్రత్యేక లక్షణం ఉంటాయి. అలాగే శక్తివంతమైన యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాన్తోసయానిన్ కూడా లభ్యం. ఇది ఇన్ఫ్లమేషన్ ను తగ్గించి, దానివల్ల వచ్చే ప్రమాదాన్ని నివారిస్తుంది.

షుగర్ పేషెంట్స్‌కు మంచిది.. షుగర్ పేషెంట్స్ చిలగడ దుంపు తినకూడదనే అభిప్రాయంలో ఉంటారు. కానీ దీన్ని లిమిట్‌గా తీసుకుంటే.. అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనిలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది డయాబెటిక్ పేషెంట్స్‌కు మంచిది. చిలగడ దుంపల్లో ఉండే అధిక కార్బొహైడ్రేట్‌లకు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే లక్షణం ఉన్నప్పటికీ .. ఫైబర్ కంటెంట్ ఈ ప్రాసెసిను స్లో చేస్తుందని నిపుణులు అంటున్నారు. ఆంథోసైనిన్స్ అనే పాలీఫెనోలిక్ సమ్మేళనం ఇన్సులిన్‌ను నియంత్రిస్తుంది. టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. వీటిలో ఉండే కెరొటెనాయిడ్స్ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్‌ను నియంత్రిస్తాయి.

జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది.. చిలగడదుంపలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

నెలసరి నొప్పులు తగ్గిస్తుంది.. నెలసరి నొప్పులు, ఆ సమయంలో ఎదురయ్యే సమస్యలను దూరం చేయడానికి చిలగడదుంప సహాయపడుతుంది. వీటిలో ఫైబర్, పాలీఫినాల్స్.. వంటివి అధికంగా ఉంటాయి. వారానికి ఒకసారైనా చిలగడదుంప డైట్‌లో చేర్చుకుంటే.. నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. చాలామందిలో మొటిమలు, జుట్టు రాలిపోవడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతుంటాయి. ఇలాంటి సమస్యలకు చిలగడదుంప చెక్ పెడుతుంది.

క్యాన్సర్ కణాలతో పోరాడుతుంది.. చిలగడదుంపలో కెరోటినాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ రిస్క్‌ను తగ్గిస్తాయి. చిలగడదుంపలో ఉండే యాంథోసైనిన్ క్యాన్సర్ కణాలతో పోరాడుతుంది. క్యాన్సర్‌కు దూరంగా ఉండాలంటే.. చిలగడదుంపు డైట్‌లో కచ్చితంగా చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇందులోనే ఉండే బీటా కెరోటిన్ ఊసోఫేగల్ క్యాన్సర్‌ను నివారిస్తుంది. ఆహారం జీర్ణం కావడానికి తోడ్పడే జీర్ణవ్యవస్థకు సంబంధించిన అన్ని రకాల క్యాన్సర్లను నివారించడానికి తోడ్పడుతుంది.

కంటికి మేలు చేస్తాయి.. చిలగడదుంపలు తినడం వల్ల కళు ఆరోగ్యంగా ఉంటాయి. చిలగడదుంపలో ఉండే బీటా కెరోటిన్ కంటిచూపును మెరుగుపరిస్తాయి. చిలకడదుంప తినడం వల్ల కంటి సమస్యలు తగ్గుతాయి.

మానసిక ఆరోగ్యానికి మంచిది.. చిలగడదుంపలలో అధిక మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది. ఇది రోజు సాధారణ కార్యకలాపాలకు శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా, మెగ్నీషియం మానసిక ఒత్తిడి, ఆందోళనను గణనీయంగా తగ్గిస్తుంది.

చర్మానికి మంచిది.. చలికాలంలో.. చర్మం పొడిబారుతుంది. ఈ కాలంలో చిలగడదుంప తిందే.. చర్మం తేమగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ సమస్యలను దూరం చేస్తాయి. చిలగడదుంప.. మన డైట్‌లో చేర్చుకోవడం వల్లన చర్మం మెరుస్తుంది. నల్ల మచ్చలను తొలగిస్తుంది. శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించి వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తుంది.

డయాబెటిస్ పేషెంట్స్.. డీటాక్స్ డ్రింక్స్ ..

ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ.. డయాబెటిస్ పేషెంట్స్ సంఖ్య పెరుగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రపంచ జనాభాలో 6% మందికి మధుమేహం ఉంది. మనం దేశం.. డయాబెటిస్ పేషెంట్స్ సంఖ్యలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉంది. లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, 2030 నాటికి 98 మిలియన్ల మంది భారతీయులు షుగర్ వ్యాధితో బాధపడే అవకాశం ఉంది. లైఫ్‌స్టైల్ మార్పులు, చెడు ఆహార అలవాట్లు, ఒత్తిడి, నిద్రలేమి, శారీరక శ్రమ లేకపోవడం వల్ల డయాబెటిస్ పెరిగిపోతుంది. డయాబెటిస్ ఒకసారి వస్తే.. జీవితాంతం మందులు వాడాల్సిందే. ఇది పూర్తిగా నయం కాదు. కాబట్టి శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్ ను ఎప్పుడూ అదుపులో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. దీర్ఘకాలం రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీ, గుండె, ఊపిరితుత్తులు, కంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. జీవనశైలిలో మార్పులు చేసుకుని, పోషకాహారం తీసుకుంటూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలోని వ్యర్థాలను క్లీన్ చేస్తే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయని నిపుణులు అంటున్నారు. మీ వంటగదిలో సులభంగా దొరికే వస్తువులతో.. శరీరంలోని వ్యర్థాలను తొలగించుకోవచ్చు.

దాల్చిన చెక్క నీరు.. వంటగదిలో ఉండే సుగంధ ద్రవ్యాలలో దాల్చిన చెక్క ఒకటి. టైప్ -2 డయాబెటిస్‌తో బాధపడుతున్న ప్రజలలో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడానికి ఇందులోని ఔషధ గుణాలు సహాయపడతాయి. దాల్చిన చెక్కలో ఉండే క్రోమియం శరీరంలోని గ్లూకోజ్ స్థాయిల్ని న్యూట్రల్ చేస్తుంది. దాల్చినచెక్కలో యాంటీ డయాబెటిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలో ఉండే.. పాలీఫెనాల్స్ గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తాయి. దాల్చిన చెక్క వాటర్ శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తుంది.

ఎలా తీసుకోవాలి.. దాల్చిన చెక్కను గ్రైండ్ చేసి పొడిలా చేసుకోవాలి. రాత్రి నిద్రపోయే ముందు నీళ్లలో పావు టీస్పూన్ పొడి వేసి.. ఉంచండి. మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగాలి. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించి.. బాడీని క్లీన్ చేస్తుంది.

అల్లం వాటర్.. అల్లంలో జింక్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఇన్సులిన్ స్రావాన్ని పెంచుతుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. డయాబెటిక్ పేషెంట్లు తమ బ్లడ్ షుగర్ లెవెల్స్‌ని అదుపులో, స్థిరంగా ఉంచుకోవడంలో సహాయపడతాయి. అల్లం శరీరంలోని వ్యర్థాలనూ తొలగిస్తుంది.

ఎలా తీసుకోవాలి.. తాజా అల్లం ముక్కను నీళ్లలో మరిగించి వడకట్టిన తర్వాత తాగాలి. దీనికి ఎలాంటి స్వీటెనర్ యాడ్ చేయవద్దు.

తులసి వాటర్.. తులసి డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంచుతుందని పేర్కొంది. ఔషధ గుణాలు పుష్కలంగా ఉండే.. తులసి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయని స్పష్టం చేశారు. తులసి వల్ల పాంక్రియాటిక్ బీటా కణాల పనితీరు, ఇన్సులిన్ స్రవించే విధానం మెరుగుపడుతుందని ఇతర అధ్యయనాల్లో తేలింది. తులసి ఆకుల్లో హైపోగ్లైసిమిక్ లక్షణాలు ఉన్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. తులసి వాటర్ శరీరంలో పేరుకున్న వ్యర్థాలను తొలగిస్తుంది.

ఎలా తీసుకోవాలి 6-8 తులసి ఆకులను నీటిలో వేసి 5 నిమిషాలు మరిగించండి. ఈ నీళ్లు గోరువెచ్చగా అయిన తర్వాత తాగితే మంచిది.

ఉల్లిపాయ వాటర్.. ఉల్లిపాయలు టైప్-1 డయాబెటిస్, టైప్-2 డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఉల్లిపాయ వాటర్‌ను తాగితే శరీరంలోని వ్యర్థాలు క్లీన్ అవుతాయి. షుగర్ పేషెంట్స్ ఉల్లిపాయ వాటర్ తాగితే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి.

ఎలా తీసుకోవాలి.. రెండు పచ్చి ఉల్లిపాయల్ని చిన్న ముక్కలుగా తరిగి, ఒక స్టీలు గిన్నెలో ఉంచండి. దానికి లీటరుపైగా నీళ్లు చేర్చి.. ఒక గంట వదిలేయండి. తర్వాత ఆ నీటిని తాగితే సరి. లేదూ ఆ మిశ్రమాన్ని రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచి, మరుసటి రోజు చల్లదనం తగ్గాకైనా తీసుకోవచ్చు.

మెంతుల వాటర్.. మెంతులు రక్తంలోని చక్కెర స్థాయిలు నియంత్రించడంలో సహాయపడతాయి. మెంతులు జీర్ణక్రియను, పిండి పదార్థాలను గ్రహించుకోవటాన్ని నెమ్మదిచేస్తుంది. ఇలా రక్తంలో గ్లూకోజ్‌ను నెమ్మదిగా కలిసేలా చేస్తుంది. దీనివల్ల గ్లూకోజ్ కంట్రోల్‌లో ఉంటుంది. మెంతుల్లో 4-హైడ్రాక్సీల్యూసిన్ అనే అమైనో ఆల్కనాయిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది, కణాలు ఇన్సులిన్‌ను తీసుకునేలా చేస్తుంది. వీటిలో 2-ఆక్సోగ్లుటేట్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఇవి ఇన్సులిన్‌ను ప్రేరేపిస్తుంది, దీనివల్ల గ్లూకోజ్ అదుపాలో ఉంటుంది.

ఎలా తీసుకోవాలి..? రాత్రి పూట ఒక టీస్పూన్ మెంతి గింజలను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం వడగట్టి ఖాళీకడుపాతో తాగాలి.

వేప నీరు.. వేపలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ , యాంటీవైరల్ గుణాలు సమృద్ధిగా ఉన్నాయి. ఎథ్నో-మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం ఇది డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. శరీరంలోని వ్యర్థాలనూ వేప నీరు.. తొలగిస్తుంది.

ఎలా తీసుకోవాలి ఐదు వేపాకులను గ్లాసు నీళ్లలో ఐదు నిమిషాలు మరిగించండి. ఇది గోరువెచ్చగా అయిన తర్వాత.. ఆ నీళ్లు తాగాలి.

కరివేపాకు వాటర్.. రక్తంలో చక్కెరను నియంత్రించడానికి కరివేపాకు సహాయపడుతుంది. దీనిలో యాంటీఆక్సిడెంట్ గుణాలు.. ఆహారంలోని పిండి పదార్థాన్ని.. గ్లూకోజ్‌గా మార్చడాన్ని నిరోధిస్తుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.

ఎలా తీసుకోవాలి.. ఒక రెబ్బ కరివేపాకు తీసుకుని, గ్లాస్ నీటిలో వేసి మరిగించండి. ఈ నీళ్లు గోరువెచ్చగా అయిన తర్వాత.. ఖాళీ కడుపుతో తాగితే మంచిది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో 4 లేదా 5 కరివేపాకు నమిలినా మంచిదే.

శీతాకాలంలో కండరాల నొప్పి ఎందుకు వస్తుంది

కండరాల నొప్పి అనేది అతిగా శ్రమించడం లేదా శరీర భాగాలను ఎక్కువగా ఉపయోగించడం వల్ల వచ్చే సమస్య. ఇది సాధారణ సమస్య.

కండరాల నొప్పి ఎందుకు సంభవిస్తుంది సాధారణ ఆందోళన, ఒత్తిడి, శారీరక మితిమీరిన వినియోగం మరియు చిన్న గాయాలు.

ఇది తేలికపాటి నొప్పి అయితే, అది మిమ్మల్ని బాధించదు. కానీ కొన్నిసార్లు నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. దీని వల్ల మీరు రోజువారీ కార్యకలాపాలు కూడా సక్రమంగా నిర్వహించలేరు. కండరాల నొప్పిని చాలా ఇంటి నివారణలతో నయం చేయవచ్చు.

1) హైడ్రేటెడ్ గా ఉండండి శరీరంలో తగినంత నీరు లేనప్పుడు, మీ కండరాలు బిగుతుగా మారతాయి. కాబట్టి తదుపరిసారి మీకు కండరాల నొప్పి వచ్చినప్పుడు, మీరు తగినంత నీరు త్రాగుతున్నారా లేదా అని ఆలోచించండి. నీళ్లు తాగండి. తగినంత నీరు లేకుండా, కండరాలు బిగుతుగా మరియు పుండ్లు పడతాయి, ఇది గాయానికి దారితీస్తుంది.

2) ఆవాల నూనె ఆవాల నూనె చర్మం యొక్క ఉపరితలంపై రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. దీంతో కండరాల నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. నాలుగు చెంచాల ఆవాల నూనె వేడి చేసి అందులో పది వెల్లుల్లి రెబ్బలు వేయాలి. వెల్లుల్లి బంగారు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేడి చేసి, కర్పూరాన్ని జోడించండి. తర్వాత చల్లార్చి ఫిల్టర్ చేయాలి. వడకట్టిన నూనెను ప్రభావిత ప్రాంతంలో అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయండి. ఇది రోజుకు చాలా సార్లు చేయవచ్చు. వెల్లుల్లి లోని సల్ఫర్ మరియు సెలీనియం రెండూ కండరాల నొప్పి నుండి ఉపశమనం కలిగి స్తాయి.

3) రోజ్మేరీ ఈ రోజ్మేరీ ఆకులో శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇవి కండరాల వాపు తగ్గించి, కండరాల నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి. రెండు చుక్కల రోజ్‌మేరీ ఆయిల్, 2 చుక్కల పెప్పర్‌మింట్ ఆయిల్ మరియు 1 టీస్పూన్ కొబ్బరి నూనె కలపండి. ప్రభావిత కండరాల ప్రాంతాలపై మిశ్రమ నూనెను వర్తించండి. లేదా, ఎండిన రోజ్మేరీ ఆకులను నీటిలో వేసి మరిగించి, ప్రభావిత ప్రాంతాన్ని ఆ నీటిలో నానబెట్టండి.

4) ఎర్ర మిరపకాయలు ఎర్ర మిరపకాయ లేదా కారపు మిరియాలు అనాల్జేసిక్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉన్నందున కండరాల నొప్పికి అద్భుతమైన నివారణ. ఇది కండరాల దృఢత్వం మరియు వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక టేబుల్ స్పూన్ ఎర్ర మిరప పొడి మరియు రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ మిక్స్ చేసి ప్రభావిత ప్రాంతంలో అప్లై చేసి పల్చని బట్టతో కప్పి రాత్రంతా అలాగే ఉంచండి. ఉదయం లేవగానే కడిగేయండి. ఇలా వరుసగా రెండు మూడు రోజులు చేస్తే తేడా మీకే తెలుస్తుంది. పైన పేర్కొన్న హోం రెమెడీస్ వాడిన తర్వాత కూడా కండరాల నొప్పి తగ్గకపోతే, వైద్యుడిని సంప్రదించండి. ఎందుకంటే దీర్ఘకాలిక కండరాల నొప్పి, ముఖ్యంగా 3 నెలల కంటే ఎక్కువ కాలం ఉంటే, క్రానిక్ ఫెటిగ్ సిండ్రోమ్, థైరాయిడ్ సమస్యలు, లూపస్, డెర్మాటోమయోసిటిస్ మరియు పాలీమయోసిటిస్ యొక్క లక్షణం కూడా కావచ్చు.

రక్తం చిక్కబడకుండా..



చలికాలంలో శరీరం పట్టేసినట్టుంటుంది. అదే సమయంలో రక్తం చిక్కగా మారుతుంటుంది. ఫలితంగా హార్ట్ ఎటాక్ ముప్పు పెరుగుతుంది. రక్తం చిక్కగా మారితే స్ట్రోక్ సమస్య వెంటాడుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు ఏం చేయాలి..

మీ రక్తవాహికలు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే.. రక్తం పలుచగా ఉండాలనుకుంటే ఆహారపు అలవాట్లు మార్చుకోవల్సి ఉంటుంది. కొన్ని రకాల ఆహార పదార్థాల్ని డైట్‌లో చేర్చుకోవడం ద్వారా రక్త వాహికల్లో రక్తం గడ్డకట్టకుండా నియంత్రించవచ్చు. సీరియస్ వ్యాధుల్నించి రక్షించుకోవచ్చు.

సిట్రస్ ఫ్రూట్స్: విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉన్న సిట్రస్ ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ ఫ్రూట్స్ తినడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. నిమ్మ, ఆరెంజ్ వంటి ఫ్రూట్స్ ఇందుకు దోహదపడతాయి. ఇందులోని ఔషధ గుణాలు రక్త వాహికల్ని ఆరోగ్యంగా తీర్చిదిద్దుతాయి. సిట్రస్ ఫ్రూట్స్ తినడం వల్ల రక్త సరఫరా కూడా మెరుగవుతుంది. గుండె సంబంధిత వ్యాధుల ముప్పు దూరమౌతుంది.

ఫ్లెక్స్ సీడ్స్: ఫ్లెక్స్ సీడ్స్‌లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తం చిక్కగా మారకుండా నియంత్రిస్తాయి. ఫ్లెక్స్ సీడ్స్ తినడం వల్ల రక్తం గడ్డకట్టదు. గుండెకు చాలా మంచివి.

బెర్రీస్: బ్లాక్ బెర్రీస్, స్ట్రాబెర్రీస్, బ్లూ బెర్రీస్ వంటి పండ్లను రక్త వాహికలకు చాలా ప్రయోజనకరం. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. రక్త వాహికల్ని ఆరోగ్యంగా మారుస్తాయి. బెర్రీస్ తినడం వల్ల కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. బ్లడ్ ప్రెషర్ నియంత్రణలో ఉంటుంది.

వైటాన్ అయిల్: వైటాన్ అయిల్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. ఇందులో అన్‌శాచ్యురేటెడ్ ఫ్యాట్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించేందుకు దోహదపడతాయి. రక్త వాహికల్ని ఆరోగ్యంగా మారుస్తాయి. ఇతర అయిల్స్‌తో పోలిస్తే ఆలివ్ అయిల్ రక్త సరఫరాను మెరుగ్గా చేస్తుంది. ఫలితంగా హార్ట్ ఎటాక్, స్ట్రోక్ సమస్య తగ్గుతుంది.

ఫా టేబుల్ టాప్ క్యాలెండర్ను ఆవిష్కరించిన పీఠాధిపతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కంచి పీఠాధిపతి స్వామి విజయేంద్ర సరస్వతి స్వహస్తాలతో ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్స్ (ఫా) టేబుల్ టాప్ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ క్యాలెండర్ ను శంకరమఠంలో ఆవిష్కరించారు. ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ డైరెక్టర్ సన్ మూర్తి ఈ సందర్భంగా స్వామి ఆశీస్సులు పొంది క్యాలెండర్లను బహుకరించారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే కళలను ఆదరిస్తూ కళాకారులకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఈ సందర్భంగా స్వామి ఆకాంక్షించారు. భక్తి పారవశ్యంలో తరించేందుకు భక్తి సంగీతం, వాద్య పరికరాలు స్వాంతనినిస్తాయన్నారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమబోర్డు పునరుద్ధరణ చేయకుంటే జగన్ కు తగిన గుణపాఠం చెప్పుతాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయకుంటే రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్నికి తగిన గుణపాఠం చెప్పుతామనిఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన. లక్ష్మణ హెచ్చరించారు.

మండలం లోని మూలపేట గ్రామం లో జరిగిన కార్మికులు సమావేశం జరిగింది

ముందుగా సంఘం సభ్యులు కు భోజనం క్యారేజులు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షులు చిన్ని చిన్న, కోశాధికారి శీరా. అప్పలరాజు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న గుర్తింపు కార్డులు, సహజ, ప్రమాదం లో మరణించిన కార్మికులు బోర్డు ద్వారా వారి కుటుంబాలను ఆదు కోవాలని కోరారు. సహాయ కార్యదర్శి మారేడు పూడి. సత్యనారాయణ, పల్ల. నర్సింగరావు, ఉప్పిలి సత్తిబాబు, రమణ, గులువిందుల. రాము నాయుడు, చిన్ని సత్తిబాబు, ఉప్పిలి. ఆదినారాయణ, పాల్గొన్నారు.

అవ్వ తాతలకు పెన్షన్ అందజేసిన డిప్టీసి రాజు

పరవాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అవ్వ తాతలకు 2,500 నుంచి .2,750 రూపాయలు వైయస్సార్ పెన్షన్ కానుక పెంపు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం 2వ రోజు పరవాడ మండలం తాంాం గ్రామంలో జిల్లాపరిషత్ స్థాండింగ్ కమిటీ సభ్యులు, జడ్పిటిసి పి ఎస్ రాజు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్స్ గొరుపూటి క్రిను,గొరుపూటి రమణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దెక్క నూకరాజు, వలంటీలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సూతన పెన్షన్ అందచేత... ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అడీప్



పరవాడ, (విశాఖ సమాచారమ్): జగనన్న పెన్షన్ కానుక పంపిణీ వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 9.00 గంటలకు మండల కేంద్రమైన పరవాడ సంత బయలు వద్ద మండలంలో కొత్తగా మంజూరు అయిన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను,పెన్షన్ డబ్బులను ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెందుర్తి శాసన సభ్యులు అప్పలనాయుడు అడీప్ రాజ్ చేతులమీదుగా అందచేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాస్ , జడ్పిటిసి పిఎస్ రాజు, వైస్ ఎంపీపీ లు బందం నాగేశ్వరరావు బూస అప్పల రాజు హాజరవుతున్నారు. కావున మండలం లో గల సర్పంచ్ లు, ఎంపిటిసి లు, సచివాలయ కన్వీనర్లు, మండల పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు. తప్పక హాజరు కావాలని రామారావు కోరారు.

ప్రజ్ఞ నిబద్ధత గల అధికారిణి సీతామహాలక్ష్మి : కలెక్టర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మహిళా శిశు సంక్షేమ అధికారిగా పనిచేసిన ఉప కలెక్టర్ నందూరి సీతామహాలక్ష్మి పనిచేసిన ప్రతిచోట తన ప్రజ్ఞతో వృత్తి పట్ల నిబద్ధతతో పదవికే వన్నె తెచ్చేవారని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ప్రశంసించారు. డిసెంబర్ 31 వ తేదీన స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన సీతామహాలక్ష్మికి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారుల సంఘం ఆమెకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఆమెను చూసి సమయపాలన, చట్టాల పట్ల పరిజ్ఞానం నేర్చుకోవాలన్నారు. కలెక్టర్లకు ఆమె తలలో నాలుకల వ్యవహరించే వారన్నారు. ఆమె స్పందన కార్యక్రమంలో కూడా పాల్గొని అనేక సమస్యలను పరిష్కరించరించడం గుర్తుకు తెచ్చారు.ఎన్. సీతామహాలక్ష్మి మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే ఏ కార్యమైనా సాధించవచ్చని చిన్నతనంలోనే నేర్చుకున్నానని చెప్పారు. ఏ శాఖలో పనిచేసిన సహ ఉద్యోగులు, పైఅధికారుల సహాయ సహకారాలతోనే విజయం సాధించానన్నారు. మంచి ఆలోచనలతో కష్టపడి పని చేస్తే పదిమందికి మేలు చేయగలమన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఎంహెచ్వో డాక్టర్ హేమంత్ ద్యామా పిడి సంపత్ డిహెచ్ఓ ప్రభాకర్ రావు జిఎం డిఐసి శ్రీధర్ డిపిఓ శిరీష రాణి డివిఎవో మంజులవాణి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు సిపిఓ రామారావు స్వాగతం పలుకగా కార్యదర్శి మత్స్యశాఖ డిడి లక్ష్మణరావు వందన సమర్పణ చేశారు.

చంద్రబాబు నాయుడుతోనే స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధ్యం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైకాపా పాలనలో అనకాపల్లి నియోజకవర్గం అభివృద్ధి పై మంత్రి గుడివాడ అమర్నాథ్ చర్చకు సిద్ధమా అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ నవాల్ ఎసిరాలు.నారా చంద్రబాబు నాయుడు తోనే స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధ్యం అని అన్నారు. అనకాపల్లి ప్రజలకు మంత్రి గుడివాడ అమర్నాథ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం అనకాపల్లి మండలం, భవులవాడ పంచాయితీ దర్జీ నగర్ కాలనీలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ కు చేతకాకే మెడికల్ కాలేజ్ నర్సీపట్నం తరలిపోయిందని విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి వైకాపా నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు.మిస్డ్ కాల్ కార్యక్రమం వేగవంతం చేయాలని కోరారు. అంతకుముందు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి . నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజి,ఎంపిటిసి తోటాడ విజయ ,కోట్ని ఈశ్వరరావు, చొప్పా రమణ, బత్తుల లక్ష్మి రమేష్, వార్డు సభ్యులు రెహ్మాన్, మోటూరి నరసింగా రావు, అమరావతి, మాజీ ఎంపీటీసీ ఉడతా పద్మా బాలాజ, పూడి త్రినాథ్,భవులవాడ గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

పొద్దు పోయినా కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వం : అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందన్న విషయం వివన్నపేటలో మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మరోసారి రుజువయింది. వివన్నపేట గ్రామంలో సోమవారం సాయంత్రం ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బాగా పొద్దుపోయే వరకు సాగింది. చీకటి పడినా వెనుతిరగకుండా గ్రామంలో లబ్ధిదారులందరికీ లబ్ధి పత్రాలను అందజేయాలని లక్ష్యంతో మంత్రి అమర్నాథ్ తన పర్యటనను కొనసాగించారు. గ్రామంలో మారుమూల ప్రాంతానికి వెళ్లడానికి అవకాశం లేకపోవడంతో ద్విచక్ర వాహనంపై నుంచి గ్రామ శివారు ప్రాంత ప్రజలను అమర్నాథ్ కలుసుకున్నారు. వారికి లబ్ధి పత్రాలను అందజేయడంతో పాటు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పథకాల పంపిణీలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి, మంత్రి అమర్నాథ్ కు ఉన్న చిత్తశుద్ధిని స్థానికులు అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే, అనకాపల్లి, కసింకోట, 10.30 లక్షల రూపాయలతో మునగపాక మండలాలకు తాగునీటిని సరఫరాచేసే 20 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. అదేవిధంగా విస్సన్నపేట గ్రామంలో 20 లక్షల రూపాయల అంచనా విలువతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాల మంజూరులో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి గత ప్రభుత్వాలు ఏవీ సాటిరావని, సమాజంలో అన్ని వర్గాల వారికి పథకాలు అందేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని పాలిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని బలపరచాలని మంత్రి అమర్నాథ్ కోరారు.ఈ కార్యక్రమంలో కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, విస్సన్నపేట సర్పంచ్ ఉప్పనూరు మాణిక్యం- అప్పారావు, ఎంపీటీసీ గూడుపు లక్ష్మి నడిపెట్టే జోగినాయుడు, పోతల రామారావు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంజలి అనే యువతిని కారుతో ఢీకొట్టి గంటన్నర పాటు ఈడ్చుకెళ్లారు

పోలీసులు అరెస్టుచేసిన నిందితులు

దిల్లీ: నూతన సంవత్సరం రోజున దేశ రాజధానిలో అంజలి అనే యువతిని కారుతో ఢీకొట్టి ఈడ్చుకెళ్లిన దారుణ ఘటనపై దిల్లీ అట్టుడికింది. యువతి ప్రాణాలు కోల్పోయి రహదారిపై నగ్న స్థితిలో కనిపించిన ఈ ఘటనకు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన అని పోలీసులు పేర్కొనగా, దీపక్ అనే ఓ ప్రత్యక్ష సాక్షి మాత్రం కారులో ఉన్న వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే ఆ యువతిని కారుతో లాక్కెళ్లారని, గంటన్నర పాటు పలుమార్లు యూటర్నులు తీసుకుంటూ 12 కి.మీ. దూరం వాహనాన్ని నడిపారని వెల్లడించడం కలకలం సృష్టిస్తోంది. రోడ్డులో పోలీస్ బారికేడ్లు చూసి కారు యూటర్న్ తీసుకోవడం తాను చూసినట్లు ఓ ఫుడ్ డెలివరీ బాయ్ తెలిపాడు. కారులో నిర్దాక్షిణ్యంగా బాధితురాలిని లాక్కెడ్తున్న సీసీటీవీ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో సోమవారం దిల్లీలో నిరసనలు భగ్గుమన్నాయి. హత్యాచార ఘటనను ప్రమాదంగా చిత్రీకరించేందుకు పోలీసులు యత్నిస్తున్నారని స్థానికులు సుల్తాన్‌పురి పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టి రహదారిని దిగ్బంధం చేశారు. ఆప నేతలు కూడా ఎల్జీ నివాసం ఎదుట నిరసనకు దిగారు. ఇదిలా ఉండగా ఈ ఘటనపై కేంద్ర హోం శాఖ స్పందించింది. పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది. దిల్లీ మహిళా కమిషన్ అధ్యక్షురాలు స్వాతి మలివాల్ కూడా పోలీసులకు నోటీసులిచ్చారు. బాధితురాలిపై అత్యాచారం జరిగిందా అన్న విషయాన్ని తెలపాలని ఆదేశించింది.

నిందితుల్లో ఒకరు భాజపా నేత: ఆప

ఈ ఘటనను ఖండిస్తూ ఆప్‌నకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు సహా 200 మంది నేతల వరకూ లెఫ్టినెంట్ గవర్నరు వీకే సక్సేనా నివాసం ఎదుట నిరసన చేపట్టారు. సక్సేనా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయుడుగురు నిందితుల్లో ఒకరైన మనోజ్ మిత్తల్ భాజపా నేత అని ఆప్ పేర్కొంది. ఈ ఘటనను అత్యంత అరుదైన నేరంగా దిల్లీ సీఎం కేజ్రీవాల్ పేర్కొన్నారు. దీనిపై ఎల్జీతో మాట్లాడానని, రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని కోరినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎల్జీ సక్సేనా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ అమానవీయ ఘటన తెలిసి తలకొట్టేసినట్లయిందని ట్వీట్ చేశారు. దీనిపై పోలీసులతో మాట్లాడినట్లు వివరించారు.

పోలీసులకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదేశాలతో.. ఘటనపై సమగ్ర నివేదిక సమర్పించాలని దిల్లీ పోలీసులను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కోరింది. అటు దర్యాప్తును వేగవంతం చేయడానికి ప్రత్యేక కమిషనర్ షాలినీ సింగ్ నేతృత్వంలో విచారణ కమిటీని దిల్లీ పోలీసు విభాగం నియమించింది.

మెడికల్ బోర్డు ఆధ్వర్యంలో పోస్టుమార్టం

ప్రత్యేక మెడికల్ బోర్డు ఆధ్వర్యంలో అంజలి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా నిందితులపై మరిన్ని సెక్షన్లు నమోదు చేస్తామని చెప్పారు. మరో వైపు ఐదుగురు నిందితులకు కోర్టు మూడు రోజుల రిమాండ్ విధించింది.

శ్రీనివాస కళ్యాణానికి సర్వం సిద్ధం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గవరపాలెం దెబ్బ వీధి కొబ్బరి తోటలో ఈనెల 4వ శ్రీనివాస భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ శ్రీనివాస కళ్యాణ మహత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయలేదని నిర్వాహకులు మద్దాల కృష్ణారావు ఎల్లపు గోవిందా ఎల్లపుసత్యనారాయణ, విల్లూరి పరమేశ్వరరావు కాండ్రేగుల జయరాం ఆళ్ల సంతోష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే శ్రీనివాస కళ్యాణ వేదిక సర్వాంగ సుందరంగా నిర్వాహకులు తీర్చిదిద్దారు. ముక్కోటి ఏకాదశి పర్వ దినం సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం దర్శనం ద్వారా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సందర్భంగా సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో గీతాశ్రీ కూచిపూడి నృత్యం ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో భక్తులు తిలకించారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే 192వ జయంతి

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): భారతదేశం గర్వించదగ్గ మహిళా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 192 వ జయంతి కార్యక్రమం రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలు కోరుకొండ పద్మ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం జీవీఎంసీ హై స్కూల్ నందు ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ మేయర్ శ్రీ దాడి సత్యనారాయణ గారు ప్రముఖ సంఘ సేవకులు కాపునాడు జనరల్ సెక్రెటరీ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పెదిరెడ్ల నానాజి పాల్గొని సావిత్రిబాయి పూలేకి వందన సమర్పణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మణరావు గారు ఉపాధ్యాయులు ప్రకాష్ మహిళ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని సావిత్రిబాయి పూలే గారికి పూలమాలవేసి వందన సమర్పణ చేయడం జరిగింది.

ఎడ్యుకేషనల్ టెక్నాలజీ పుస్తకావిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, సహాయ ఆచార్యులు డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాశరావులు సంయుక్తంగా రచించిన ' ఎడ్యుకేషనల్ అండ్ అసిస్టివ్ టెక్నాలజీ' పుస్తకాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం పుస్తక రచయితలను వీసీ అభినందించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా వర్తమాన అంశాలపై పుస్తక రచన చేయడం పట్ల అభినందనలు తెలియజేశారు.

9 వ వార్డు లో గడపగడపకు జగనన్న ప్రభుత్వం



అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9వ వార్డు, కొడుగుళ్లపాలెం, దయాల్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ ఆధ్వర్యంలో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. కొన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వంపై బురదజల్లేందుకు అసత్య ప్రచారం చేస్తున్నాయని ప్రజలందరూ గమనించాలని కోరారు. జగన్ అన్న ప్రభుత్వంపై ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు,వాలంటీర్లు సచివాల సిబ్బంది, అర్బీలు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ విభాగాధిపతి డా. సీఎం వినయ కుమార్‌ను సత్కరించిన సీనియర్ ప్రొఫెసర్స్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డాక్టర్ సీఎం వినయ కుమార్‌ను అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

సీనియర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ చల్లా రామకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి విజయలక్ష్మి, ఆంధ్రా యూనివర్సిటీ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్, డాక్టర్ వినయకుమార్‌లను ఘనంగా సత్కరించారు.

గాంధీజీ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ, డాక్టర్ వినయకుమార్‌కు గాంధీ జ్ఞాపికను అందజేశారు.

లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు అందజేత

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): విశాఖ పుడా చిల్డ్రన్ థియేటర్లో కొత్త పెన్షన్ లబ్ధిదారుల కు పెన్షన్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున , ఎమ్మెల్సీ పండుల రవీంద్ర బాబు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త వి.ఎం.ఆర్.డి.ఏ చైర్ పర్సన్ అక్కర మా ని విజయనిర్మల పాల్గొన్నారు. అనంతరం వారి చేతులు మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అమితోపాటు 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమా ని రోహిణి, 12వ వార్డు అధ్యక్షులు కనేటి సుబ్బారెడ్డి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిజిటల్ విద్యపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): పోటి ప్రపంచంలో మారుతున్న సాంకేతిక విద్యపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని స్థానిక కేంద్రీకృత ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగిన రామరాజు పడాల్ అన్నారు. మంగళవారం ఆ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తోటి ఉపాధ్యాయులతో కలిసి ఆయన ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డిజిటల్ విద్యపై మక్కువ చూపి, అవగాహన పెంపొందించుకోవడమే కాకుండా ఆలోచన విధానాలను కూడా మార్పులు, చేర్పులు చేసుకుంటే సాంకేతికపరంగా ఉద్యోగ అవకాశాలు పొందే అవశ్యకత ఉందన్నారు. డిజిటల్ విద్య ట్యాబుల ద్వారా విద్యను అభ్యసించే విధంగా విద్యార్థులు ముందడుగు వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల వసతి గృహ నిర్వాహకుడు నెల్లూరి సాంబశివరావు, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాసోత్సవాలు

సింహాచలం, (విశాఖ సమాచారమ్): అప్పన్న సన్నిధిలో ధనుర్మాసోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం వేకువజామున సుప్రభాత సేవల అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని గోదాదేవిగా స్వర్ణాభరణాలు, పలురకాల పుష్పమాలికలతో శోభాయమానంగా తీర్చిదిద్ది పల్లకీలో ఉంచారు, ఆలయ విద్వాంసుల, నాదస్వరాలాపనలు, వేదపఠనాల నడుమ బేడామండప ప్రదక్షిణలు జరిపారు. గోదా దేవి అమ్మవారి ఆలయంలో ఆలయ స్థానాచార్యులు, తిరుప్పావై పాశుర విశేషం అనుగ్రహించారు అధ్యాపకులు తిరుప్పావై సేవాకాలం చేసి (19)పాశురాన్ని పారాయణం చేశారు. అనంతరం నివేదనలు చేసి మంగళ నీరాజనాలిచ్చి ప్రసాద వితరణ కావించారు.

ముగిసిన శ్రీరాముని కథా నిర్వచనం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 60వ వార్డు జవహర్ నగర్‌లోని జీవీఎంసీ మైదానం (సరస్వతీ పార్కు)లో స్థానిక పూర్వాచందన్ కీర్తన మండలి ఆధ్వర్యంలో గత నెల 24 నుంచి నిర్వహించిన శ్రీరాముని కథ నిర్వచనం కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఆఖరి రోజు కార్యక్రమంలో పండితుడు, శ్రీరాముని కథ వివరించే ప్రవచనకర్త నీరజ నందశాస్త్రి పాల్గొని శ్రీరాముడి పుట్టుక, ఆయన పాలనలో ప్రజలకు జరిగిన మేలు, తండ్రికి ఇచ్చిన మాట కోసం ఆయన పడిన కష్టాలు, శ్రీరాముడు, లక్ష్మణస్వామి మిగిలిన అన్నదమ్ముల ఐక్యతను వివరించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, నకుల సహదేవుడు, హనుమంతుడు వేషధారణల్లో వేదికపై చక్కటి ప్రదర్శన చేశారు. ఎమ్మెల్యే పి.గణబాబు దంపతులు జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీరాముడు, సీతా దేవిలను దర్శించుకున్నారు. జగతికి శ్రీరాముడు ఇచ్చిన సందేశంపై పండితులు చక్కటి ఉపన్యాసం ఇచ్చారు. కార్యక్రమంలో నిర్వాహకులు భానుప్రకాష్, చతుర్వేది, ఆరోక్ సింగ్, ఎం.పి.సింగ్, కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. పూజల్లో నార్త్ ఇండియన్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వై.యస్.ఆర్.పించన్లు కానుక

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం రాజమండ్రి లో జరిగిన భహిరంగ సభలో వై.యస్.ఆర్. పెన్షన్ కానుక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 64.06 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు. పెన్షన్లకు నెలకు 1765.04 కోట్ల రూపాయల అందిస్తున్నట్లు వివరించారు.

మంగళవారం వివిఎంఆర్డిఏ చిల్డ్రన్ ఎరీనా లో ఏర్పాటు చేసిన వైయస్ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమంనకు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకమైన పాలన ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నట్లు చెప్పారు. జిల్లాలో 1,60,114 మందికి రూ.44.98 కోట్ల రూపాయలు అందుతున్నట్లు వివరించారు. వై.యస్.ఆర్. ఫించన్లు కానుక పథకం ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన బడుగు, బలహీన వర్గాలకు, వృద్ధాప్య, వితంతువు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్య కారులు, ఒంటరి మహిళలు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ రూ.2,500/-లు నుండి జనవరి నెల 2023 నుండి రూ.2,750/-లకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ద్వారా అర్హతే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని కొనియాడారు. వాలంటీర్లు 1వ తేది తెల్లవారే తలుపులు తట్టి పెన్షన్ అందిస్తున్నట్లు చెప్పారు. అందరికీ సంక్షేమ పథకాలు అందించే దిశగా పాలన జరుగుతుందన్నారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి సంక్షేమ పాలన వలన లబ్ధిదారులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గతంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు సిఫార్సులు ఉంటే తప్ప సంక్షేమ పథకాలు అందేవి కాదని చెప్పారు. ఈ ప్రభుత్వం పేదరికమే అర్హతగా తీసుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు.

వివిఎంఆర్డిఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ మండలంలో పెన్షన్ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పేదవారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. వైయస్ఆర్ పెన్షన్ 2500 నుండి 2750 రూపాయలకు ఈ నెల నుంచే లబ్ధిదారులకు అందుతుందని వివరించారు. ప్రభుత్వం ప్రజలకు చేరువలో ఉంటూ పాలన జరుగుతుందన్నారు.

ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం రూ. 44.98 కోట్లను మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ప్రజా ప్రతినిధులతో కలిసి ఫించనుదారులకు అందజేసారు.

ఈ కార్యక్రమంలో జివియంసి కమీషనర్ రాజాబాబు, శాసనమండలి సభ్యులు పండుల రవీంద్రబాబు, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జి అధికారి పూర్ణిమా దేవి, డిఆర్డీఏ పిడి శోభా రాణి, వార్డు కార్పొరేటర్లు, సచివాలయ సిబ్బంది, ఫించనుదారులు పాల్గొన్నారు.

కార్పెంటర్ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అట్టడుగు వర్గాల, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు , కల్పించడంలో ఎంతో కృషి చేసిన సావిత్రి బాయిపూలే నేటితరం మహిళలలు ఆమె స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని విశాఖ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి పార్వతీశం ఆచారి అన్నారు.

విశాఖ విశ్వబ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు శివకోటి శ్రీనివాస్ రావు ఆదేశాలు మేరకు మధురవాడ శ్రీ విశ్వకర్మ భగవాన్ కార్పెంటర్ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు లకు ముఖ్య ఉపాధ్యక్షులు శివప్రసాద్ పాల్గొని సావిత్రి భాయ్ పూలే చిత్రపటానికి సంఘ సభ్యులతో కలసి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతీశం ఆచారి, పలువురు వక్తలు మాట్లాడారు.

ఈ జయంతి కార్యక్రమంలో మధురవాడ కార్పెంటర్ కళాకారుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కురుమోజు గోవిందరావు, ఉపాధ్యక్షులు క్రిమంతుల వీరాచారి, ప్రధాన కార్యదర్శి మండా రమేష్,,కోశాధికారి గొల్ల సతీష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ రామోజి పాండురంగ ఆచారి, వర్కింగ్ సెక్రటరీ కొమ్మ చిన్న,, సీనియర్ సంఘ సభ్యులు ముత్తుర్తి సత్యనారాయణ, కదంబం వెంకటేశ్వరరావు రాయ వలసి రవికుమార్ తోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక మార్పుకు నాందిపలికిన సావిత్రిభాయి పూలే

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సామాజిక మార్పుకు నాంది పలికిన సావిత్రిభాయి జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఏయూ పరిపాలనా భవనంలో సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. దేశంలో మహిళా విద్యకు నాందిగా వీరు స్థాపించిన పాఠశాలలు నిలచాయన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.నమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆచార్య కె.విశ్వేశ్వర రావు, ఆచార్య టి.సారోన్ రాజు, ఆచార్య సుదర్శన రావు, ఏఈని ప్రసాద్, ఎం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు

చోడవరం, (విశాఖ సమాచారమ్): అవ్వాతాతల అనందమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని కరణం ధర్మశ్రీ అన్నారు. ఈరోజు చోడవరం నియోజకవర్గంలో గల వాలుగు మండలాలకు చెందిన నూతనంగా ఎంపికైన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరైన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చోడవరం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నిర్వహించబడింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేదల పక్ష పార్టీ అని అన్నారు.ఏ ఒక్క పెన్షన్ తొలగించ కుండా కొత్త పెన్షన్లను మంజూరు చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని నిరూపించారన్నారు. నూతన సంవత్సరం రోజు పెన్షన్ దారులలో అభ్రద్రత భావం నెలకోల్పాలని ప్రతిపక్ష కుట్రపన్నిందన్నారు.

కానీ ఇది పేదల ప్రభుత్వం కాబట్టి పాత పెన్షన్ తొలగించకుండా కొత్త పెన్షన్లు మంజూరయ్యాయన్నారు.

పెన్షన్ విషయంలో మాట్లాడే అర్హత ప్రతిపక్షానికి లేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒకరు చనిపోతే కానీ మరోకరికి పెన్షన్ ఇచ్చేవారు కాదన్నారు. మహనేత వైఎస్ఆర్ సాచురేషన్ పద్ధతిలో అర్హులైన వారందరి పెన్షన్లు మంజూరు చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరానికి 250 రూపాయలు పెంచుతు పోతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయేసమయంలో రాష్ట్రంలో 39 లక్షల పెన్షన్లను మాత్రమే అందించేవారని, సీఎం జగన్ ఇప్పుడు 68 లక్షల మందికి పెన్షన్లను ఇస్తున్నారని, నెలకు రూ 1850కోట్లు పెన్షన్లు రూపంలో అందిస్తున్నారన్నారు. పెన్షన్లు చంద్రబాబు హయాంలో ఎంతిచ్చేవారో ఇప్పుడు ఏంతిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు.

జగన్ పాలనలో ప్రతి అరునెలలకొక సారి నూతన పెన్షన్లు మంజూరు అవుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పరిశీలకులు కోలా గురువులు మరియు నియోజకవర్గంలో నాలుగు మండలాలకు చెందిన ఎంపీపీలు జడ్పీటీసీలు సంబంధిత అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు అందరూ పెన్షన్ లబ్ధిదారులు హాజరయ్యారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై నిజం మాట్లాడండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై కెసిఆర్ వ్యాఖ్యలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ స్వాగతించారు. బడుగు బలహీన వర్గాల భూములు ప్రాణాలు త్యాగం చేసి ప్రాణ సాధించుకున్న విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుకేంద్రం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ విషయంపై బడుగు బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్ అణిచివేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. మంగళవారం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ దీక్షను ప్రారంభించారు.ఢిల్లి పార్లమెంట్ జంతర్ మంతర్ వద్ద ఇప్పటికే మూడుసార్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారితో మరియు బీసీ సంఘాలతో కలిసి ధర్నా చేసిన బీసీ కర్రి వేణుమాధవ్గారితరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చెప్పినట్టు నిజం ప్రచారం లేకపోతే అబద్ధమే నిజమే ప్రచారం అవుతుందికడప స్టీల్ ప్లాంట్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్న మన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ 5000 కోట్ల రూపాయలతో ప్రారంభమై 50వేల కోట్ల రూపాయలు ఆదాయాన్ని తీసుకొచ్చి లక్షలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా అండగా ఉన్నటువంటి స్టీల్ ప్లాంట్ విషయంలో రాజకీయ పార్టీల వైఖరి స్పష్టంగా ఉండాలి కేసీఆర్ చెప్పినట్టుగా స్పష్టంగా ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు అధికార ప్రతిపక్ష పార్టీలు కూడా తమ వైఖరిని ఈ పది రోజులు ప్రజాసంఘాలు కూడా మాట్లాడవల సిందిగా కర్రి వేణుమాధవ్ విజ్ఞప్తి చేసారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488